తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 2 -05-2025 పేజీ :-20

# కారులో మంటలు

గండిపేట్ కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంఘటన పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వేపై చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఆరాంఘర్ చౌరస్తా పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే కింద పిల్లర్ నెంబర్ 312 వద్ద అర్థరాత్రి ఓ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో కారులో ఉన్న నలుగురు బయటకి వచ్చి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. స్థానికులు సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలకు కారు పూర్తిగా తగలబడిపోయింది.

# కేజీబీవీలో..‘ఢీ’

- రెండు వర్గాలు మధ్య విభేదాలు
- డీఈవో కార్యాలయానికి చేరిన పంచాయితీ...
- ఇప్పటికే కలెక్టరేట్‌కు చేరిన చిట్టా
- నివేదిక ఆధారంగా చర్యలుంటాయి
- మహబూబ్‌నగర్ డీఈవో

2లో






**మహమ్మదాబాద్ కేజీబీవీలో జరుగుతున్న అవినీతి అక్రమాల చిట్టాను ఆంధ్రప్రభ వరుస కథనాలుగా ప్రచురిస్తూ వచ్చింది.. ఈ కథనాలకు సంబంధించి కేజీబీవీలోని రెండు వర్గాల వారు జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చేరుకున్నారు..** ఇక్కడికి చేరడంలో సదరు ఎస్ఓ పలువురిపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. వాస్తవమా.. అవాస్తవమా? మొత్తం జిల్లా విద్యాధికారి ఎదుటే తేల్చుకుందామంటూ వారు సిద్ధమై అక్కడికి వచ్చినట్లుగా తెలిసింది. చివరికి జిల్లా విద్యాధికారిని కలిసి ఆంధ్రప్రభ కథనాలు.. వాస్తవాలు కావంటూ చెప్పుకొచ్చారట.. ఓ పంతులమ్మ, ఆంధ్రప్రభ కథనాలు తప్పు అని వారే ఒప్పుకొని సారీ చెప్పారని కూడా జిల్లా విద్యాధికారికి చెప్పారని మొత్తంగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో చాలా సమయం వేచి చూసినా కూడా స్వల్ప కాలమే వారికి అవకాశం దక్కిందని తెలిసింది. ఈ పంచాయితీపై సదరు అధికారి లిఖిత పూర్వకంగా అంశాన్ని రాసి ఇచ్చి వెళ్లమని చెప్పారట.

( ప్రజా జ్యోతి )

# ఎవరికి వినతిపత్రలు ఇచ్చిన ఫలితం శూన్యం

- కష్టాల కడలిలో ఫీల్డ్ అసిస్టెంట్లు,ఈసీ,సిఓలు
- ఆదుకునే వారు లేక అయోమయంలో ఉపాధి హామీ సిబ్బంది.

**ధారూర్ మే 01( ప్రజా జ్యోతి )** ప్రజా పాలనలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు.ఈసీ.సిఓలకు వేతనాలు రాక నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు.ఎవరికి చెప్తే జీతాలు వస్తాయో ఎంతమందికి వినతి పత్రాలు అందించిన ఏం లాభం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నెలలో ధారూర్ మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి మా సమస్యలను పరిష్కరించండి అని మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అలాగే గురువారం నాడు ఈసి,సిఓలు మండల అభివృద్ధి అధికారి నర్సింలుకు వినతి పత్రం సమర్పించారు. 2006లో రాత పరీక్ష రాసి రోస్టల్ పద్ధతి అనుగుణంగా నియామకం అయ్యి 19 ఏండ్ల నుండి చాలి చాలని జీతాలతో పని చేస్తున్నామని ఆర్థిక భారంతో కుటుంబాలను నెట్టుకుంటూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మూడు నాలుగు నెలల నుండి జీతాలు రాక నాన్న ఇబ్బందులకు గురవుతున్నామని ఎవరికి విన్నవించిన కూడా సమస్య పరిష్కారం కావడం లేదని అంటున్నారు.కష్టాల కడలిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆదుకునే వారెవరు ఎంతమందికి విన్నతి పత్రాలు అందించిన ఎలాంటి ఫలితం లేదని ఉపాధి హామీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా జ్యోతి పాత్రికేయులు సుందర్ రాజు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు

మోమిన్ పెట్. మే 1 (ప్రజా జ్యోతి): ఇలాంటి జన్మదినాలను ప్రతి సంవత్సరం నిండు నూరేళ్ళు కుటుంబ సభ్యులతో నిత్యం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ.....జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోమిన్ పెట్ విలేకరులు



# ఘనంగా కార్మికుల పండుగ



తాండూర్ మే 1 ప్రజా జ్యోతి సిఐటియు ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, తెలంగాణ జన సమితి పార్టీ మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్పలు మాట్లాడుతూ ప్రపంచ 139వ కార్మిక దినోత్సవాన్ని ప్రతి యేట మే మాసం 1 మొదటి రోజున జరుపుకునే కార్మికుల పండుగ రోజున ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. తాండూర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తాండూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించడం శుభసూచకం అన్నారు. అమెరికా దేశం చికాగో నగరంలో నాటి కార్మిక వీరుల త్యాగ ఫలితమే ప్రస్తుత 8 గంటల పని దినాలు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 8 గంటల పని దినాల స్థానంలో 12 గంటల పని దినాలకు పెంచుతున్నారని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. దేశంలో మరింతగా శతకోటీశ్వర్ల సంఖ్యను పెంచడానికి కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పనిగంటల పెంపునకు అనుకూలంగా కొత్త చట్టాలు తీసుకొస్తుందని విమర్శించారు. కార్మిక వర్గానికి ఎటువంటి సామాజిక భద్రత చర్యలు చేపట్టకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కూడ కల్పించకుండా కార్మిక వర్గాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం తాండూర్ పట్టణంలో కార్మికులతో ర్యాలీ నిర్వహిం చారు. ఎల్లల మండల కేంద్రంలో జరిగిన మేడే వేడుకలలో జిల్లా కార్మిక సంఘం నాయకుడు బుగ్గప్ప, మల్లయ్యలు ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్,బలరాం, రవి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ తాండూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు బాలమణి, కార్యదర్శులు బేబీ,తిరుమలమ్మ, పద్మ, సంధ్యారాణి, కల్పన, జయంతి గ్రామపంచా యతీ వర్కర్స్ నర్సింలు, వెంకటప్ప,కిష్టప్ప, అంబరప్ప, సిపిఎం నాయకులు మహ బూబ్, సతీష్, శివకుమార్ పలు కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్ రెడ్యా నాయక్ ఘనంగా సన్మానించిన ఎస్ఐ పి శంకర్




బషీరాబాద్ మే 01 ప్రజా జ్యోతి: బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు గత నాలుగు సంవత్సరాల నుండి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి కే. రెడ్యా నాయక్ (పిసి 3006) మ్యూచువల్ ట్రాన్స్ఫర్లో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నుండి సైబరాబాద్ కుబదిలీ అవ్వడం జరిగింది.ఈ సందర్భంలోబషీరాబాద్ఎస్ఐ పి.శంకర్ మరియుపోలీస్ స్టేషన్ సిబ్బంది రెడ్యా నాయక్ ను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంలో బదిలీపై వెళ్తున్న రెడ్డి నాయక్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించాను చాలా సంతోషంగా ఉంది విధి నిర్వహణలో భాగంగా ఏవైనా మిస్టేక్ ఉంటే నాతోటి సిబ్బంది మన్నించాలని అన్నారు. ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ఇక్కడ చక్కగా విధులు నిర్వహించారు బదిలీపై వెళ్లిన పోలీస్ స్టేషన్లో కూడా మంచిగా విధులు నిర్వహించి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని, ప్రమోషన్లతో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైటర్ నర్సింలు, రాఘవులు, నరసమ్మ, నాగేంద్రయ్య, క్రైఫ్ హనుమంతు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అండగా నిలిచింది యువశక్తి ఫౌండేషన్

**-రోగికి కావలసిన రక్త నమూనా క్షణాల్లో అందించేది యువశక్తి ఫౌండేషన్**

తాండూర్ మే 1 ప్రజా జ్యోతి : అనారోగ్యానికి గురైన రోగికి సరైన రక్తనమూనాలు దొరకకపోవడంతో విలువైన ప్రాణాలు కోల్పోయిన అనేక సంఘటనలు ఉన్నాయి. అలంటి సమయంలోనే పుట్టుకొచ్చింది యువశక్తి ఫౌండేషన్ అని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు వెల్లడించారు. కులము, మతము, ఆడ, మగ స్థానికమా, స్థానికేతరం అనే తేడాలు పెట్టకుండా ఆపదలో ఉన్న ఎవరైనా సరే రక్తదానము కావాలంటూ సంప్రదిస్తే చాలు మేమున్నామంటూ భరోసా నిచ్చే విధంగా ముందుకు వెళ్తున్నామని అయన చెప్పారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా తాండూర్ మండలానికి చెందిన భగవంతు అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ నగరంలోని గాంధీ హాస్పటల్ లో రక్త హీనత సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించిన అక్కడి వైద్యులు రోగికి బి%-% నెగటివ్ రక్తం అవసరం ఉందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. కావలసిన రక్తనమూనా కోసం హైదరాబాద్ నగరంలో ఎటు వెతికిన లభించలేదని చెప్పారు. మరింతగా ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు హైదరాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కుర్మయ్య కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన అయన బి నెగటివ్ రక్తం ఉన్న వ్యక్తి కథల్లయ్య కు చెప్పడంతో మానవత్వంతో స్పందించి భగవంతుకు రక్తదానం చేసి ప్రాణాలకు భరోసానిచ్చినట్లు చెప్పారు. ఎంతో ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు కథలయ్య, కుర్మయ్యలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మయ్య, కథల్లయ్య, చికిత్స పొందుతున్న భగవంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం జాతీయ కులగణన అంగీకరించింది



బషీరాబాద్ మే 1 ప్రజా జ్యోతి : రాహుల్ గాంధీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు జాతీయ కులగణన క్యాస్ట్ సెన్సెస్ అంగీకరించిందని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ అన్నారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా కులగణను పూర్తి చేసింది దీనివల్ల దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం పై ఒత్తిడి పెరిగింది ఎట్టకెళ్ళి కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పలేదు అన్నారు. ఇది ఓబీసీ ఎస్సీ ఎస్టీ గెలుపు అని అసలు అభివృద్ధి అంటే కొందరి చేతుల్లోనే ఉంది కార్పొరేట్ కంపెనీలు ఎదగడం కాదు ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే దేశంలో నిజమైన అభివృద్ధి జరిగినట్లు అదే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ లక్ష్యమని పేర్కొన్నారు కుల గణన అనేక పోరాటాలు చేసిన రాహుల్ గాంధీకీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ఎమ్మెల్యేలకు ముఖ్యంగా తాండూర్ ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

# కేజీబీవీలో.. ఢీ

మహమ్మదాబాద్ కేజీబీవీలో జరుగుతున్న అవినీతి అక్రమాల చిట్టను ఆంధ్రప్రభ వరుస కథనాలుగా ప్రచురిస్తూ వచ్చింది.. ఈ కథనాలకు సంబంధించి ఆ కేజీబీవీ లోని రెండు వర్గాలు జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చేరుకున్నారు.. ఇక్కడికి చేరడంలో సదరు ఎస్ఓ పలువురు పై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. మహమ్మదాబాద్ కేజీబీవీ లో చాలా ఏళ్లుగా కొనసాగుతున్న అవినీతి అక్రమాల చిట్టాను బయటికి రాకుండా పలువురు అక్కడ పనిచేసే పంతులమ్మలు కొందరి సహాయ సహకారాలతో వ్యవహారాన్ని కొనసాగిస్తూ వచ్చారు. చివరకు వాస్తవాల చిట్ట ఆంధ్రప్రభ చిత్రాలు లెక్కలతో సహా బయటికి ప్రపంచానికి తెలియపరచడంతో అయోమయంలో పడ్డారు వారు. అసలు ఆ కథనాలు తప్పు ఆ చిత్రాలతో మాకు సంబంధమే లేదు.. ఆ సంచుల్లో మామిడి ఆకులు ఉన్నాయి సరుకులు లేవంటూ బాహ్యంగా ప్రచారం చేస్తున్నారు.. సగటును నెలకు 6 లక్షల కు పైగా నిధులు వినియోగం జరుగుతుంది ఇక్కడ. విద్యార్థులకు పెట్టాల్సిన భోజనము మెనూ ప్రకారంగా పెట్టరు, లెక్కలన్నీ తారుమారు చేస్తారు.. అక్కడి సిబ్బందిపై కక్ష సాధింపు దిగుతారు.. ఇదెక్కడి న్యాయం అంటూ అడిగిన సహచరులపై మానసిక వేధింపులకు దిగుతారట. ఆంధ్రప్రభ కథనాలపై జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సిబ్బందిని మొత్తాన్ని తరలించడమే ఇందుకు నిదర్శనం.

**ఎంపీడీవో నివేదికలోనే కీలక అంశాలు**

ఈ విద్యాలయంలో వచ్చిన ఆరోపణల ఆధారంగా స్థానిక ఎంపీడీవో నేతృత్వంలో ఇటీవల విచారణ పూర్తి చేశారు. సంబంధిత విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సుమారుగా పది రోజులు అవుతుంది. ఈ నివేదిక వాస్తవాల చిట్టాగా ఉందని ఇప్పటికే సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా తెలిసినట్లు సమాచారం. నివేదిక జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చేదే తరువాయి చర్యలు తప్పమంటు న్నారు పలువురు. పాఠశాల చివరి రోజు సరుకులు ఎవరు తీసుకెళ్లారు ఈ విద్యా సంవత్సరం పాఠశాల చివరి రోజున అక్కడ పని చేసే వారిలో కొందరు ఇక్కడ స్టోర్లో నిలువున్న పలు వస్తువులను గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. వాస్తవంగా ఇక్కడ నిఘా వ్యవస్థ ఉందా? సీసీకెమెరా బిగించారా బీసీ అవి పని చేస్తున్నాయా? పనిచేయకుండా చేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో శాతం శాతం ఉత్తీర్ణత %-% టాపర్ కావ్య 572 మార్కులతో మెరిసింది

**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** 127 రంగారెడ్డి నగర్ డివిజన్, నందానగర్ లోనున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్, పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతను సాధించారు విద్యార్థులు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉత్తీర్ణతలో మొదటి టాపర్ కావ్య – 572 మార్కులు సాధించింది. ద్వితీయ స్థానంలో హరిచరణ్ సూర్య -560 మార్కులు సాధించాడు. తృతీయ స్థానంలో నిత్యాంజలి 537 మార్కులు సాధించింది. పది మంది విద్యార్థులు 500 ల పై మార్కులను సాధించారు. 12 మంది విద్యార్థులు 494 నుండి 450 వరకు మార్కులను సాధించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు బాణసంచా కాల్చి విద్యార్థులకు మిఠాయిలను తినిపించారు. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణతను సాధించినందుకు విద్యార్థులను అభినందించారు

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మే డేను కార్మికులు జరుపుకుంటున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మన దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని మండిపడ్డారు. మే డే పోరాటం 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటం అని కానీ నేటి మన పాలకులు 8 గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పొడిగించాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న, ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యాలల ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఎల్లయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు మల్లయ్య అంగన్వాడీ, టీచర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువుల ను సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతాం

శేరిలింగంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి): మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని తమ్మిడి కుంట చెరువు సుందరీకరణలో భాగంగా హైడ్రా ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ మరియు పునరుద్ధరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, తమ్మిడి కుంట చెరువు దశ దిశ మారునని, చెరువుల సుందరీకరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షుల వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. తమ్మిడి కుంట చెరువు లో చేపడుతున్న సుందరీకరణ పనులను హైడ్రా అధికారులు పీఏసీ



చైర్మన్ గాంధీ కి దగ్గరుండి వివరించారు.చెరువు సుందరీకరణ పనులను దశల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. చెరువు లో జరుగుతున్న పనుల పై హైడ్రా అధికారులు పిఏసి చైర్మన్ గాంధీ కి వివరాలు తెలపడం జరిగినది. చెరువు ను సుందర శోభిత వనంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు లో చేపడుతున్న ప్రతి పనిని వివరించడం జరిగినది.చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది.

## మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** మేడిపల్లి మండలం బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ మరియు దేవేందర్ నగర్ కాలనీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు జెండాలు ఎగరవేయడం జరిగినది. మేడే కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్, జె.లక్ష్మిలు మాట్లాడుతూ మే 1.. అంటే 'మేడే'. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. చాలా దేశాల్లో మేడే ని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. 1890, మే 1న బ్రిటన్లోని హైడ్ పార్క్లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కె ప్రమీల, సిహెచ్ మాధవి, దండు రమేష్, కె మహాలక్ష్మి, బాపరాజు, భూతం అయిలయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశంలోనే రాహుల్ గాంధీ గారి విజన్ అమలు కాబోతుంది

**కూకట్ పల్లి, మే 02 (ప్రజా జ్యోతి) :** నగణనతో పాటు కులగణన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి



దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం. దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాము. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని, దేశంలో 90 శాతం ఉన్నపేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది.

## డాక్టరేట్ సాధించిన గీతం పరిశోధక విద్యార్థి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మే1) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ క్యాంపస్‌లోని ఈఈసీఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బి. సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా కోసం అర్హత సాధించారు. "వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లలో నెట్‌వర్క్ జీవితకాల మెరుగుదల కోసం సింక్ రీపొజిషనింగ్ టెక్నిక్ ద్వారా తప్పు నోడ్‌ల గుర్తింపు" అంశంపై అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ పి. త్రినాథరావు మార్గదర్శకత్వం వహించారు. డాక్టర్ సంతోష్ రూపొందించిన మోడల్స్ శక్తి వినియోగాన్ని మెరుగుపరచడంతోపాటు నెట్‌వర్క్ పనితీరును మెరుగుపరిచేలా దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు. క్లస్టర్ బేస్డ్ ఆప్టిమల్ సింక్ రీపొజిషనింగ్ (సీఓఎస్ఆర్), ఇంప్రూవ్డ్ గ్లోవార్మ్ స్వార్మ్ ఆప్టిమైజేషన్ (ఐజీఎస్ఓ), ఎంపరర్ పెంగ్విన్ ఆప్టిమైజేషన్ వంటి పద్ధతులు లోపభూయిష్ట నోడ్‌లను సరిగ్గా గుర్తించి వాటిని పునరుద్ధరించడంలో సహాయపడతాయని తెలిపారు. ఎన్ఎస్%-%2 ద్వారా నిర్వహించిన అనుకరణ ఫలితాల్లో ఈ పద్ధతులు పర్యావరణ పర్యవేక్షణ, విపత్తు ప్రతిస్పందన, ఆరోగ్య సంరక్షణ, ఐవోటీ వంటి అనేక రంగాల్లో అనువర్తించదగ్గవిగా తేలినట్టు వివరించారు. ఈ సందర్భంగా గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి తదితరులు డాక్టర్ సంతోష్‌ను అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలను హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేశారు

**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** ఓ వైపు కోర్టులు మొట్టికాయలు వేసినా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి రాలేదు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేడు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి పరిశీలించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారే తప్ప ఉపయోగపడే పని ఏమీ చేయలేదని విమర్శించారు. నల్లచెరువు సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని చెరువు ఉన్న విస్తీర్ణంలో మాత్రమే చేసుకోవాలని అన్నారు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో చెరువు విస్తీర్ణం ఏడు ఎకరాలు మాత్రమేనని మిగతాదంతా పట్టాభూమి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ బాధితులకు ఎటువంటి న్యాయం చేస్తారో చెప్పి ఆ తర్వాత పట్టా భూముల్లో తవ్వకాలు చేపట్టాలని హితవు పలికారు. గతంలో తన భూమి ఎక్కడ పోతుందో అని ఓ మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు సైతం పాల్పడిందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల న్యాయం చేయాలని అన్నారు. పేదల భూములను లాక్కున్నా, కూల్చివేయడానికి ప్రయత్నించిన ఖబర్దార్ అని ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరించారు.



## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మే డేను కార్మికులు జరుపుకుంటున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మన దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని మండిపడ్డారు. మే డే పోరాటం 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటం అని కానీ నేటి మన పాలకులు 8 గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పొడిగించాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు



చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న, ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యాలల ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఎల్లయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు మల్లయ్య అంగన్వాడీ, టీచర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి, వృత్తి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని



పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కోటేశ్వరరావు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ వ్యాప్తంగా 139 మేడే కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్.కె.నగర్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ మేడే కార్మిక దినోత్సవాన్ని ఆటో యూనియన్ అధ్యక్షులు పసుల మల్లేష్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ తాపి మేస్త్రి సంఘం అధ్యక్షులు చిట్టిపెల్లి శ్రీనివాస్,లిబరేషన్ పార్టీ ఆర్.కె.నగర్ శాఖ అధ్యక్షురాలు మల్లెపాక రేణుక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ గావించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1986 వ సంవత్సరం లో అమెరికా దేశంలోని చికాగో నగరం లో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులు రోజుకు ఎనిమిది గంటల పనిదినాలకై తమ హక్కుల సాధనకై పోరాడుతున్న సమయంలో పోలీసుల తూటాలకు బలవ్వుతూ రక్తామోడుతున్న కార్మికుల జేబులోని రుమాలు అనగా తెల్లటి దస్తీ రక్తం లో ముంచి ఎర్రజెండాగా ఎగరేసి ఎర్రజెండా వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వార్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినదించిన రోజన్నారు.

## సత్వాసుకున్ లైఫ్ కేర్ రైట్స్ ఇష్యూకు బీఎస్ఈ ఆమోదం

SATTVA SUKUN

**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) :** రైట్స్ ఇష్యూ కోసం రూ.49.50 కోట్ల వరకు సత్వా సుకున్ లైఫ్ కేర్ కు బీఎస్ఈ ఆమోదం తెలిపిందని సత్వాసుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ ఎండీ మిట్ బ్రహ్మభట్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుగంధ, గృహ అలంకరణ ఉత్పత్తుల తయారీలో నిమగ్నమైన సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ తన రైట్ ఇష్యూను తెరవాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ప్రతిపాదిత రైట్స్ ఇష్యూ కోసం కంపెనీ మార్చి 27న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం పొందిందన్నారు. రైట్స్ ఇష్యూ ద్వారా వచ్చిన నికర ఆదాయాన్ని వ్యాపార విస్తరణకు, అనుబంధ సంస్థల్లో పెట్టుబడికి ఉపయోగిస్తామని తెలిపారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మేడే వేడుకలు

**శేరిలింగంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలో ఇజ్జత్ నగర్, ఖానా మెట్, హైటెక్ సిటీ, తదితర డివిజన్లలో మేడే ఉత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు జన సందోహంగా జరుపుకున్నారు, డివిజన్లలో ఎరుపు జెండాలతో అలంకరించి సిపిఐ జెండాలను ఎగురవేశారు,ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుకొచ్చిందని అదే ఐక్యతతో కార్యకర్తలు కృషి దీక్ష పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో గర్జించారు, ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడే సమయంలో సంఘటనలను గుర్తుకు తెచ్చారు, భూ పోరాటాలతో భూములను సాధించి నిరుపేదలకు పంచన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారు, ఆనాటి నుండి నేటి వరకు మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటూనే ఉంటామన్నారు, గ్రామీణ ప్రాంతాలలో సైతం సిపిఐ పార్టీ ముందంజలో ఉందని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు ఉద్యమాలు చేయాలని కోరారు, నిరుపేదలకు ఇండ్లు దక్కే వరకు తమ పోరాటాలు ఆగవని ఇతర పార్టీలను హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందు యాదవ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కోన సుధాకర్, పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి బట్టు భక్తరాజు, ఏఐటీయూసీ అధ్యక్షులు తుపాకుల రాములు,డిహెచ్పిఎస్ కార్యదర్శి కొండల్, రఘు ఎం వెంకటేష్. బి నారాయణ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ప్రెసిడెంట్ ధర్మతేజ నితీష్ నాయకులు పాల్గొన్నారు, అనంతరం పార్టీ విషయాలను చర్చించారు

## రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ కు బీఎస్ఈ ఆమోదం

**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి):** బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్(బీఎస్ఈ) నుంచి ఆమోదం పొందిన రెమెడియం లైఫ్కేర్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూను ప్రారంభించినట్లు రెమిడియం లైఫ్ కేర్ ఎండీ ఆదర్శ్ ముంజాల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రైట్స్ ఇష్యూ గత నెల 30న ప్రారంభమైన రైట్ ఇష్యూ మే 14న ముగుస్తుందని అన్నారు. కంపెనీలో తమ వాటాను పెంచుకోవడానికి ఇన్వెస్టర్లకు ఇది అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.




పదవతరగతి ఫలితాలలో ఖైరతాబాద్ మండల పరిధిలోనే మొదటి స్థానంలో తమ పాఠశాల ఉన్నదని పాఠశాల కరస్పాండెంట్ షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి మహమ్మద్ రుమాన్ 600 మార్కులకు గాను 574 అత్యుత్తమ మార్కులు సాధించాడని అన్నారు. అలాగే విగ్నేష్ 542, భాను 540 మార్కులు సాధించగా, దాదాపు పది మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులు సాధించారని అన్నారు.
ఖైరాతాబాద్ / ప్రజాజ్యోతి

## కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఏ, బి బ్లాక్ అద్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం పిసిసి పిలుపుమేరకు ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా పోస్టులకు ఆశావహుల నుండి నియోజకవర్గ అబ్జర్వర్ పారిజాత రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిదరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తుల వడపోత అనంతరం అర్హులైన వారిని పార్టీ పట్ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ పథకాల అమలులోను కూకట్ పల్లి నియోజకవర్గం నెంబర్ వన్ గా ఉంటుందని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా దీటుగా ఎదుర్కొందామని విజయం సాధిస్తామని కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. పిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ మాట్లాడుతూ నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను



విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి పట్ల కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఒక్క ఫోన్ కాల్ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామీణ వైద్యం మెరుగుదలపై దృష్టి పెట్టాలి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మే1):** గామీణ ఆరోగ్య సేవల పటిమను సమీక్షించేందుకు డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డీఎంహెచ్ఓ) గాయత్రీ దేవి జిన్నారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రవేశించిన వెంటనే ఆమె వైద్యుల పనితీరు, సిబ్బంది వ్యవహార శైలి, ప్రామాణిక వైద్య పద్ధతుల అమలుపై సమగ్రంగా వివరాలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 14 మంది మహిళలకు ప్రసూతి సేవలు అందించామని డాక్టర్ కోమలి తారక్ డీఎంహెచ్ ఓ కు తెలియజేశారు. దీనిపై స్పందించిన గాయత్రీ దేవి, గ్రామాల్లో ప్రసూతి సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరముందని సూచించారు. తల్లి శిశు ఆరోగ్యం మెరుగుపడాలంటే, ప్రజల్లో చైతన్యం పెరగాలని, సమయానికి వైద్య సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి గురువారం ప్రత్యేకంగా ఎల్డర్లి ఓపి (వృద్ధుల ఔట్ పేషంట్) సేవలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. వృద్ధులకు వైద్య సేవలు అత్యవసరమని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ఓపి నిర్వహణ ఉండాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని కూడా పరిశీలించిన డీఎంహెచ్ ఓ అక్కడి వసతులు,ఆసుపత్రిలో ఉన్న పరికరాలు, శుభ్రతపై సమీక్ష జరిపారు. ఆసుపత్రి పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్గా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇది రోగుల మానసిక స్థితిని మెరుగుపరచడమే కాదు, అనారోగ్యాలను అరికట్టడంలో కీలకమవుతుందని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది నిష్ఠతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు గాయత్రీ దేవి, వారి పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కోమలి తారక్తో పాటు వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ఫలితాలలో మెరిసిన ఆణిముత్యం



**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి):** చదివితే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని నిరూపిస్తూ పదవ తరగతి పలితాల్లో ఆణిముత్యంలా మెరిసింది వాసల చక్రిక. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో కూకట్పల్లి ఆస్బెస్టాప్ కాలనీకి చెందిన వాసాల చక్రిక 554 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.న్యూ ఏరా పాఠశాలలో విద్యనభ్యసించిన చక్రిక తల్లిదండ్రులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ అన్ని సబ్జెక్టు లలో ఉత్తమంగా ఏ ప్లస్ గ్రేడ్ లో మార్కులు సాధించింది.చిన్ననాటి నుండి క్రమశిక్షణ తో కష్టపడి చదివే చక్రిక మెరుగైన ఫలితం సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా తమ పాఠశాల కు పేరు తెచ్చిన చక్రిక ను న్యూఏరా పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.భవిష్యత్తు లో ఉన్నత లక్ష్యం ఎంచుకుని లక్ష్యం చేరే దిశగా మరింత శ్రద్ధాసక్తులతో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగిస్తానని వాసాల చక్రిక ధీమా వ్యక్తం చేసింది.

## నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోఎస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్ లో 1కోటి 95లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయం భవనం యొక్క శంకుస్థాపన కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి బిజెపి పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వనస్థలిపురం డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి వేముల జైపాల్ రెడ్డి మరియు ఎన్జీవో ఎస్ కాలనీ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## ఉచిత మెడికల్ క్యాంపు కి విశేష స్పందన

**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి):** శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు లలిత హాస్పిటల్ వారు ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపుకు విశేషమైన స్పందన వచ్చినదని తెలియజేసిన ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈసీజీ ఫ్రీ కన్సల్టింగ్ ఆర్థోపెడిక్ గైనిక్ జనరల్ మెడిసిన్ డాక్టర్ డాక్టర్లచే పరీక్షలు జరపబడినవి. ఉచిత మెడిసిన్ ఇవ్వబడినది బిపి షుగర్ టెస్టులు నిర్వహించబడినవి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజుల రామారంలో గల ఉమాదేవి నగర్ లో ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ మహేష్ గౌడ్ ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపు కి చాలా ఆదరణ లభించింది అని తెలియజేసిన పున్నారెడ్డి. లిపేషెంట్లు మాట్లాడుతూ ఉచితంగా చెకింగ్ తో పాటు ఉచిత మందులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మహమ్మద్, లాల్ గిరి, దండే సతీష్ ,మరలింగ ,కమిటీ సభ్యులు సమ్మయ్య యాదవ్ , రాములు గౌడ్ , అశోక్ చారి ,ఎస్పీ గోపాల్ , వెంకట సాయి , మనోజ్ ,రోహిత్, సాయి , స్వరూప్ ,వంశీ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## SSC ఫలితాలలో CMR హై స్కూల్ విద్యార్థుల విజయ ఢంకా

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .(ప్రజా జ్యోతి ).1:** దో తరగతి ఫలితాలలో బోయినపల్లి %జవీ=% హై స్కూల్ విద్యార్థులు 99 % ఫలితాలు సాధించి, మండ లో వివిధ ర్యాంకులను సొంతం చేసుకున్నారు. వీరిలో %దీ ఎ చీ ా % ఐశ్వర్య 572 , మెట్టు ఆశ్రిత కుమార్ 572 , %ూ% . చరిత్ 571 , సాయి అచ్చుత.570 ,మహమ్మద్ ఆరిఫుకుద్దిన్.568, నాగ సాయి హిమేష్ 568,%=% . ప్రణయ్ కుమార్ 563,జంపాల దినకరన్ 562,సైదా జునేరా ఫాతిమా 561,నంవంయ్యా సుల్తానా 554,సైడ్ హది 548,మంగిలిపెల్లి కావ్య 46,సాల్వేర్ లాస్య ప్రియ 544,కార్ప్ సూరజ్ 541,మనీష్ 541,నసీమ తస్లీమా 540,సూర్య శ్రీకర్ మద్దాలి తిరుమల 540 , లు అత్యుత్తమ మార్కులు సాధించారు మొత్తం 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 99 % ఉత్తీర్ణతతో పాటు, 96 % విద్యార్థులు 90 % కంటే ఎక్కువ మార్కులు సాధించి,%జవీ=% హై స్కూల్ ఖ్యాతిని మండల స్థాయిలో నిరూపించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రణాళిక బద్ధమైన పర్యవేక్షణ, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, ప్రత్యేక తరగతు ల నిర్వహణ, సమయానికి అనుకూలంగా విద్యార్థులకు తగిన విధంగా మోటివేషన్ కల్పించడం ద్వారా, మంచి ఫలితాలు సాధించడమే కాకుండా 90 % కు పైగా మార్కు సాధించిన విద్యార్థులకు, తూర్పాటి అందించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫలితాలు తమ స్కూళ్లపై మంచి నమ్మకం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి . 50 వేల వరకు నష్టం

**. ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**

**కల్హే ర్. 1.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా లో మండల కేంద్రమైన కల్హే ర్ పరిధిలోని విద్యుదాఘాతంతో గేదె మృతిచెందిన ఘటన బీబీపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇసాక్ పాడి గేదె గురువారం ఉదయం మేత మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ ఎర్తింగ్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.50వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత పాడి గేద రైతు రోదిస్తూ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తనకు ఆదుకోవాలని వేడుకుంటున్నాడు... ఇలాంటి సంఘటనలు తరచుగా మండల పరిధిలో చాలా జరుగుతున్న విద్యుత్ అధికారుల యొక్క నిఘా కరువైందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఉన్నంత అధికారులకు వేడుకుంటున్నారు

# ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి) :** 139 వ మేడే సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ లో, శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్ లో, 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ లో, మక్దుం నగర్ లో, అంజయ్య నగర్ లో, బీరప్ప నగర్,జగదిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద, జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వద్ద, రంగారెడ్డి నగర్ డివిజన్లోని గుబురుగుట్ట, ఆల్ బెస్టాఫ్ కమాన్,రంగారెడ్డి నగర్ బస్ స్టాప్ వద్ద, గిరి నగర్,గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం, ఐడిపిఎల్ ఆటో యూనియన్, మున్సిపల్ కార్యాలయం, ఉషోదయ టవర్స్, షాపూర్ నగర్, హమాలీ అడ్డా, గండి మైసమ్మ చౌరస్తా, దుండిగల్ గ్రామంలో, ఆర్టీసీ డిపో తదితర ప్రాంతంలో నేడు ఏఐటియుసి, సిపిఐ జండాలను ఎగురవేయడం జరిగింది. షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ ఏఐటియుసి జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి స్వాగత ఉపన్యాసం చేయగా ముఖ్య అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త సోమ సుందర్ గారు హాజరై ప్రసంగించడం జరిగింది. 139 సంవత్సరాల క్రితం పని గంటల కోసం కార్మికులు పోరాటం చేస్తే అది తర్వాత కార్మికులలో స్ఫూర్తిని నింపి కార్మిక హక్కులను సాధించుకోవడం జరిగిందని నాడు కార్మికులు సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని వాటిని ప్రజలు అడగకుండా చేయడానికి అన్ని అంశాలను మతము, దేవుడు అనే పేరుతో ముడిపెట్టి ప్రజలలో కార్మిక చైతన్యాన్ని తొలగించి మత చైతన్యాన్ని తీసుకువచ్చి వారిని వారి హక్కుల నుంచి దూరం చేస్తున్నారని విమర్శించారు, ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి కార్మికులను వాళ్ల వాళ్ల భార్యల దగ్గర కూర్చోవడం కంటే పని చేయడమే మేలు అని మాట్లాడడం దానిని బూర్జువవర్గ ప్రతినిధులైన బిజెపి కాంగ్రెస్, టిఆర్ఎస్ లాంటి పార్టీలు వారికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడ లేదని వారి మాటలకు వ్యతిరేకంగా మాట్లాడింది కేవలం కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల అసలు లక్ష్యం కూడా కార్మిక రాజ్యం ఏర్పాటు చేయడమేనని కావున కార్మికులందరూ చైతన్యవంతమై కార్మిక పార్టీలను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఈ సమావేశం మరో అతిథులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేసు రత్నం మాట్లాడుతూ కార్మికుల పని గంటల దినాలు, కనీస వేతనాలు,యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, ఈ ఎస్ ఐ, పిఎఫ్ లాంటి సంక్షేమ పథకాలను నేడు కార్మికులు అందుకుంటున్నారంటే అది ఏఐటీయూసీ చేసిన పోరాటాల ఫలితమేనని ఉన్న హక్కులను కాపాడుకోలేని పరిస్థితి నేడు ఏర్పడ్డదని దానికి ముఖ్య కారణం మతం కులం ప్రాంతం అనే పేరుతో బూర్జువ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ లు కార్మిక వర్గాన్ని విడగొట్టడం వల్లనేనని,ఇప్పటికైనా కార్మికులు నిజం తెలుసుకొని ఐక్యమైతే ఉన్న కార్మికుల హక్కులను కాపాడుకొని మరిన్ని సంక్షేమ ఫలాలను పొందవచ్చని కాబట్టి ఏఐటీయూసీ మరియు సిపిఐ చేసే కార్మిక పోరాటాలలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలని అసెంబ్లీలో ఉన్నటువంటి 117 మంది ఎమ్మెల్యేలలో ఒకే ఒక్కడు అయినటువంటి కూనంనేని సాంబశివరావు సిపిఐ ఎమ్మెల్యేగా ఉండి ప్రతి సమావేశంలో కార్మికుల హక్కుల గురించి మాట్లాడుతున్నాడని ఇతర పార్టీల ఏ శాసనసభ్యుడైనా మాట్లాడుతున్నాడో లేదో గమనించాలని దాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న రోజుల్లో సిపిఐ సభ్యులను శాసనసభ్యులుగా ఎన్నుకుంటే మరిన్ని హక్కులను పొందవచ్చని కాబట్టి మే డే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మనమందరం కలిసి ప్రజల్లో చైతన్యాన్ని నింపి వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఘనమైన సంఖ్యలో అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, దుర్గయ్య, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, మాజీ కౌన్సిలర్ నరసయ్య, ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు సాయిలు యూసుఫ్ కే వెంకటేష్ చంద్రయ్య బాల్రాజ్ ఏం సహదేవరెడ్డి సి వెంకటేష్ రాములు కృష్ణ శ్రీ నర్సయ్య స్వామి యాదగిరి ఇమామ్ విజయ్ యాకూబ్ యాదయ్య కుమార్ రాజు చందర్ సామిల్ రవి రాములు ఆశయ్య సుంకిరెడ్డి మహేష్ బోనాల కనకయ్య భీమేష్ శ్రీనివాస్ డానియల్ ఖయ్యూం రాజేష్ కమలమ్మ జంబు కార్తీక్ స్వామి బిక్షపతి మల్లేష్ తోపాటు ప్రజానాట్యమండలి అధ్యక్షులు భాస్కరాచారి కృష్ణ పాల్గొని విప్లవ గేయాలను ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ కుల గణన తీర్మానమే కేంద్రానికి ప్రేరణ



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మే01):** దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పోరాటానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రూపం కల్పించారని కొనియాడారు. జుబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..."తెలంగాణ కులగణన నిర్ణయం దేశానికి ఆదర్శంగా మారింది. ఇది దేశవ్యాప్తంగా కులగణనకు మార్గదర్శకంగా నిలిచింది" అని పేర్కొన్నారు. కులగణనకు రాహుల్ గాంధీ ఆవిష్కృత దారిలో రేవంత్ అడుగులు అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలన్న దృక్పథంతో రాహుల్ గాంధీ బీసీల గణన కోసం గళమెత్తారన్నారు. దేశాన్ని ఒక సమానతా సమాజంగా తీర్చిదిద్దాలంటే ప్రతి వర్గానికి తగిన గుర్తింపు అవసరమని, అందుకే బీసీ గణన అవసరమైందని స్పష్టం చేశారు. రాహుల్ ఆలోచనలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అమలుచేయడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానంగా తీర్చిదిద్దిన విధానాన్ని దేశం మెచ్చుకుంటోందన్నారు. తెలంగాణ దిశానిర్దేశం కేంద్రానికి స్పష్టత తెలంగాణ పద్ధతిలో చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచిగా మారిందని, అదే దారిలో కేంద్ర ప్రభుత్వం కూలగణన ప్రకటన చేయడం అభినందనీయమని నీలం మధు తెలిపారు. బీసీ వర్గాలకు ఇది న్యాయం కలిగించేందుకు పెద్ద అడుగుగా అభివర్ణించారు. తెలంగాణలోని విధానాన్నే దేశవ్యాప్తంగా అనుసరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

### బీసీల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు

బీసీ గణనతో పాటు బీసీ రిజర్వేషన్ ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయని పేర్కొన్నారు. బీసీ వర్గాల అవసరాలు, అభివృద్ధి అవసరాలు గుర్తించిన నాయకుడిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తున్నారని ప్రశంసించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలూ తెలంగాణ తరహా పాలనను అనుసరించాల్సిన అవసరం ఉందని నీలం మధు అభిప్రాయపడ్డారు.



# యువత రాజకీయాల్లో రావాలి వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,మే 01(ప్రజాజ్యోతి):** దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు,అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కేవిఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి,మధు యాష్కీ గౌడ్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్ లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిదని,కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం,భారత రాజకీయాల భవిష్యత్తు,దేశం పట్ల దార్శనికత కలిగిన,రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయాల్లో మాకు ఆదర్శం,స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య జలమండలి విద్యుత్ శాఖ కార్మికులను సన్మానించిన బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,మే 01(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు జలమండలి వాటర్ లైన్మెన్ కార్మికులకు విద్యుత్ శాఖ కార్మికులకు ఘనంగా సన్మానించిన వీరి రామచంద్ర యాదవ్. జిహెచ్ఎంసి జలమండలి విద్యుత్ శాఖ కార్మికులు ప్రతినిత్యం కాలనీలో సేవలందిస్తున్నారు వారికి అసోసియేషన్ తరపున సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. కార్మికులకు యజమానులు, కాంట్రాక్టు సిబ్బంది,యజమానులు తగిన పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాలు టెంపర్వరిగా చేస్తున్న కార్మికులకు రెగ్యులర్ చేయాలని వారికి శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్మికులకు 24 గంటలు పని చేసి కార్మికుల శ్రమలు దోసుకుంటున్న స్థానంలో చికాగోలో కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి ప్రతి కార్మికుడు ప్రతిదినము ఎనిమిది గంటల పని దినం చేయించాలని పనికి తగ్గట్టుగా వేతనాలు కూడా ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేసి ఎందువరో బలిదానాలు చేశారు వారి పోరాటాలకు ఫలితంగా మీ 1మే డే చేయడం జరుగుతుంది కార్మికుల దినోత్సవం గా ప్రకటించడం జరిగింది ప్రతి మే 1న కార్మికులను గౌర వించుకోవడం వాళ్ళ జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వాలు ప్రతి కార్మికునికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

**ఇందిరా మహిళా శక్తి కార్యక్రమల సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి**



**సంగారెడ్డి , మే 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ::** ల్లాలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోనీ మిని సమావేశమందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మహిళా సాధికారత లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డ్రోన్లు , మహిళా పెట్రోల్ బంకులు, కమర్షియల్ కాంప్లెక్స్లు, ఇటుకల తయారీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు లాంటి కార్యక్రమాలు జిల్లాలో మహిళలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాల మహిళలు వారి ఉత్పత్తులైన లక్క బొమ్మలు, జూట్ బ్యాగులు తయారుచేసి సంగారెడ్డిజిల్లా పేరు మీద మంజీరా మహిళా శక్తి అనే స్టాల్ ను శి ల్పారామంలో ఏర్పాటు చేసి ,వాటిని విక్రయించి జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా 100 శాతం అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 80% సబ్సిడీ కింద డ్రోన్లు అందించలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా పెట్రోల్ బంకుల్ని ఈ నెలలో ప్రారంభించుకోవాలన్నారు. క్యాబ్ డ్రైవర్ గా శిక్షణ పొంది, లైసెన్స్ తీసుకున్నా మహిళలకు జిల్లాలో ఉన్న ప్రైవేటు కంపెనీలలో డ్రైవర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. టూ వీలర్, 4 వీలర్ లాంటి వాహనాలను నడిపించే ఆసక్తి ఉన్నవారినీ హైదరాబాదులో ఉన్న శిక్షణ కేంద్రంలో శిక్షణ కల్పించి, ఆర్థిక సహాయం అందించి, ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మహిళల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , పి డి డి ఆర్ డి ఏ జ్యోతి , పి డి మెప్మా గీత , సంబంధితశాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# మహిళా సాధికారతకు పెద్దపీట

ట్లోనీ మిని సమావేశమందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మహిళా సాధికారత లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డ్రోన్లు , మహిళా పెట్రోల్ బంకులు, కమర్షియల్ కాంప్లెక్స్లు, ఇటుకల తయారీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు లాంటి కార్యక్రమాలు జిల్లాలో మహిళలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాల మహిళలు వారి ఉత్పత్తులైన లక్క బొమ్మలు, జూట్ బ్యాగులు తయారుచేసి సంగారెడ్డిజిల్లా పేరు మీద మంజీరా మహిళా శక్తి అనే స్టాల్ ను శి ల్పారామంలో ఏర్పాటు చేసి ,వాటిని విక్రయించి జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా 100 శాతం అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 80% సబ్సిడీ కింద డ్రోన్లు అందించలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా పెట్రోల్ బంకుల్ని ఈ నెలలో



ప్రారంభించుకోవాలన్నారు. క్యాబ్ డ్రైవర్ గా శిక్షణ పొంది, లైసెన్స్ తీసుకున్నా మహిళలకు జిల్లాలో ఉన్న ప్రైవేటు కంపెనీలలో డ్రైవర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. టూ వీలర్, 4 వీలర్ లాంటి వాహనాలను నడిపించే ఆసక్తి ఉన్నవారినీ హైదరాబాదులో ఉన్న శిక్షణ కేంద్రంలో శిక్షణ కల్పించి, ఆర్థిక సహాయం అందించి, ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మహిళల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , పి డి డి ఆర్ డి ఏ జ్యోతి , పి డి మెప్మా గీత , సంబంధితశాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులుసాధించాలి

**సంగారెడ్డి , మె 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** బుధవారం మధ్యాహ్నం పదో తరగతి పరీక్షా ఫలితాలలో సంగారెడ్డి జిల్లా రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది . ఈ సంవత్సరం 99.09 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రం లో 2 వ స్థానంలో నిలవడం ఉత్తమ ఫలితాల దిశగా సరికొత్త వరవడి సృష్టించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ఈ సందర్భముగా కలెక్టర్ తన ఛాంబర్ లో , రాష్ట్రస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించినందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, విద్యార్థులను , వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు . ( %+%.వర్షిత ၁ 590 ,( %ౖూనూ- ఖూవీఖూాజు ), ఎ%. గాయత్రి ၁ 588, (%ౖూనూ జఎజు=కొూూ). వీ%. రిషిత ၁ 586,(%ఐవీ=ూ- ూచీణూాజు), ఎ%. ద్రిషికు (586:%ౖూనూ జఎజు=కొూూ%) , విద్యార్థుల కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థుల భవిషత్తు ముడిపడిఉంటుందని అన్నారు . విద్యతోపాటు జిల్లా ను అన్ని రంగాలలోముందంజలో ఉంచాలని అన్నారు . జిల్లా లో విద్యకు సంబంధిచి జిల్లా కల్లెక్టర్ గా తనవంతు పూర్తి సహకారాలు అందిస్తానాని తెలిపారు . విద్యార్థులు ఐ ఐ టి లలో ,ఉన్నత విద్య లో జిల్లా కు మంచి పేరు తేవాలనీ,మంచి ర్యాంక్ తెచ్చుకోవాలి, జీవితం లో ఉన్నతం గా ఎదగాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లా మొదటి స్థానం లో రావాలన్నారు. జీవితం లో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అందుకే విద్యార్థులు విద్యాసంవత్సరం మ్మొదటి నుంచే సన్నద్ధం అవుతారని అటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకి మంచి విద్యను అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖకు గర్వకారణం అని నవంబర్ నుండి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నాణ్యమైన గుణాత్మక విద్య బోధించి రోజులో ఒక పూట ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేపట్టినట్లు వివరించారు.పదవ తరగతి సిలబస్ డిసెంబర్లో పూర్తి చేసుకోవడం జరిగిందని.జనవరి ఒకటో తేదీ నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు, సలహాలు సూచనలు పదవ తరగతి ఫలితాలు మెరుగుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు..సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలను గుర్తించి ప్రత్యేక తరగతుల ద్వారా ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులు బోధించడం జరిగిందని తెలిపారు.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం



**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరూ సీనియర్ జర్నలిస్టులైన గొరిగే రమేష్, జూలూరి రమేష్ లను సన్మానిస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. మే 3న బర్కత్పురలోని జస్టిస్ వామన్ రావు నివాసంలో ఈ సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని నిర్ణయించుకొని 1992లో జర్నలిస్టు వృత్తిని ఎంచుకున్న గొరిగే రమేష్ అనేక కథనాలను రాసి వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారని తెలిపారు. అప్పట్లో ప్రఖ్యాతిగాంచిన ఉదయం తెలుగు దినపత్రికలో చేరి ఆ తర్వాత ఆంధ్రజ్యోతి, వార్త పత్రికలలో పనిచేశారని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వెళ్లేందుకుగాను ఎన్నో కథనాలను ప్రచురింపజేసి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం జరిగిందన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఎంతో పరిణతి పొందిన గొరిగే రమేష్ కు జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** చంపాపేట్ డివిజన్ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం శాలువాతో సన్మాన కార్యక్రమాలు నిర్వహించి నారు ముదిరాజ్ గోపాల్ కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఏమ్మా భాష చైతన్య రెడ్డి బన్నీ పల్లెల శ్రీనివాస్ రెడ్డి నరసింహా రెడ్డి అఖిలేష్ రెడ్డి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అస్తి పన్ను చెల్లింపులో ప్రభుత్వ రాయితీని వినియోగించుకోవాలి

**- చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్**

**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులపై ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రకటనను విడుదల చేశారు. ఇంటి పన్నులపై 5శాతం రాయితీతో చెల్లించడానికి ఈనెల 30 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రభుత్వం తిరిగి 7 వ తేదీ వరకు ఐదు శాతం రాయితీ కల్పిస్తూ గడువును పొడిగించిందన్నారు. కావున చేవెళ్ల మున్సిపల్ అనుబంధ వార్డుల ప్రజలు గడువులోపు ఇంటి పన్ను చెల్లించి ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎల్ఆర్ఎస్ గడువును కూడా 3 వ తేదీ వరకు పొడిగించిందని కావున ప్లాట్ల యజమానులు గడువు తేదీలోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిఫ్డ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు మే 25న స్కాలర్షిప్ టెస్టు

**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) :** నేషనల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ దిల్సుక్ నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు గల డిప్లమో, డిగ్రీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్, పిజి డిప్లమో కోర్సులలో చేరటం కోసం, ఫ్యాషన్ రంగాన్ని కెరియర్ గా ఎంచుకోవాలనుకున్న విద్యార్థులకు నిఫ్డ్ సంస్థ ప్రతి సం. మాదిరిగా ఈ 2025-26 విద్యా సంవత్సరానికి స్కాలర్షిప్ పరీక్ష-%×% నిర్వహించడానికి గల తేదీలను, సంబంధించిన ఆర్థిక సహాయాన్ని ప్రకటించడానికి ప్రముఖ సినీనటి తెలుగు బిగ్ బాస్ ఫేమ్ అశ్విని శ్రీ చేతుల మీదుగా ప్రారంభించినట్లు నిఫ్డ్ డైరెక్టర్ డైరెక్టర్ రాము యాదవ్ తెలిపారు. అశ్విని శ్రీ మాట్లాడుతూ ఫ్యాషన్ రంగంలో రోజు రోజుకీ పలు మార్పులు రావడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఫ్యాషన్ బోటిక్స్ యొక్క ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. దీనికి గల కారణాలు ప్రజల్లో జీవనశైలిలో మార్పులు రావడం ముఖ్యంగా ఫ్యాషన్ వైపు యువత, మహిళలు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. వేడుక ఏదైనప్పటికీ వస్త్రధారణ, అలంకరణ అనేది సోషల్ స్టేటస్ గా భావించడంతో అనూహ్యంగా ఫ్యాషన్ రంగం అనేది ప్రపంచ స్థాయిలో అతిపెద్ద రంగంగా రూపాంతరం చెందిందన్నారు. ముఖ్యంగా మహిళలకు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కార్పొరేట్ రంగానికి దీటుగా అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మహిళలు ప్రస్తుతం ఐటీ, కార్పొరేట్ సంస్థల్లో పని చేసే క్రమంలో పని భారంతో తన కుటుంబ వ్యవస్థలో పలు సవాళ్లు ఎదుర్కోవడం వల్ల ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులు చేరుతున్నారని తెలిపారు. కాబట్టి యాజమాన్యం మధ్యతరగతి విద్యార్థులకు ఫ్యాషన్ డిజైనర్ గా




తీర్చిదిద్దాలని మంచి ఉద్దేశంతో అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొని ఫ్యాషన్ రంగంలో ఉన్నత శిఖరాలని అందుకోవడం తోటి మహిళా సాధికారత సాధ్యపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్లో పలుమార్పులు రావడంతో ఫ్యాషన్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నట్లు ప్రస్తుతం స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహం అందిస్తూ ఉద్యోగ కల్పన చేస్తున్నారని, వీటిని వినియోగించు కోవాలన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన యువతి, మహిళలు ఈ ఫ్యాషన్ ప్రపంచంలో అవకాశాలను పొందవచ్చన్నారు. ఈ స్కాలర్షిప్ పరీక్ష మే 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు దీనికి దరఖాస్తులు మే 24వ తేదీ వరకు చేసుకోవచ్చన్నారు. దీనికి టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర పూర్తి వివరాల కోసం www.nifdindia.in ఫోన్ : 9030610033/ 9030610055 సంప్రదించాలన్నారు.

## టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినంధిచిన అప్పారెడ్డి గూడ మాజీ సర్పంచ్ పూజిత శ్రీ నివాస్ గౌడ్

షాబాద్ మే 1(ప్రజా జ్యోతి) సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడాలంటే ఒక చదువు తోనే సాధ్యం అవుతుంది మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్ షాబాద్ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినంధించి స్వీట్లు తినిపించడం జరిగింది విద్యార్థులతో మాట్లాడి ఇంకా మీరు పై చదువులు చదివి మీ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని తల్లి తండ్రులను గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు....



## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

**ప్రజా జ్యోతి (వంగూరు)మే 1 :** ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవాలి: సిఐటియుకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను చట్టాలను కాపాడుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అన్నారు ఆయన వంగూరు మండల కేంద్రంలో గురువారం సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన 139వ మే డే మేడే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు మండల కేంద్రంలో కార్మికులు బైకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నియంతత్వ పోకడల కు అడ్డుకట్ట వేయాలని అన్నారు 29 లేబర్ కోడుల రద్దును ఉపసంహరించుకోవాలని కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సవరణలు సవరణలు తీసుకురావాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లో ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని ఆయన కోరారు భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు బండపల్లి భాస్కర్ ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాసులు సుధాకర్ ఆంజనేయులు కాశన్న గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్ ఐకెపి వివో ఎ సంఘం మండల అధ్యక్షులు బండపల్లి రామస్వామి మిషన్ భగీరథ మండల నాయకులు బాలస్వామి రైతు సంఘం గ్రామ నాయకులు బాల్ లింగం హమాలి సంఘం అధ్యక్షులు గెలువయ్య భవానిర్మాణ సంగం అధ్యక్షులు బండపల్లి భాస్కర్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు



# మే డే స్ఫూర్తితో కార్మికులు హక్కుల్ని సాధించుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- మండల కేంద్రంలో ఘనంగా మేడే ఉత్సవాలు, భారీ ప్రదర్శన
- బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల్ని కాలరాస్తుంది
- ఫార్మా భూ భాదితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- నిషేధిత జాబితా భూముల్ని ఆన్లైన్లో నమోదు చేయాలి
- పార్టీ శ్రేణులు ప్రజా సమస్యల్ని గుర్తించి పని చేయాలి



**యాచారం, మే 01 (ప్రజాజ్యోతి):** మే డేను పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోను, కార్మిక సంఘాలు, గ్రామపంచాయతీల యూనియన్లతోపాటు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి సిపిఎం, సిఐటియు జెండాలను ఆ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడారు. నేడు బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చి తద్వారా కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని అన్నారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ఫార్మాసిటీ పెడతామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్ని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఫార్మా భూ భాదితులకు ప్లాట్లు ఇస్తామని చెబుతూనే ఇప్పటికీ పొజిషన్ ఇవ్వకపోవడం బాధాకరమని ఫార్మా భూ బాధితుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పిరియాటి వెంకటయ్య, డి పెద్దయ్య, లాజర్, కావలి జగన్, విప్లవ కుమార్, బర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

**మొయినాబాద్ మే 01 (ప్రజా జ్యోతి ):** సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ .గురువారం స్థానిక మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర మేడే సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ సిఐటియు జెండాను ఎగురవేశారు ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు వారి హక్కుల కోసం పోరాటం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అన్నారు మే 20 తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెను మొయినాబాద్ మండల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోడీ ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ సిఐటియు మోయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ లింగం ప్రవీణ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు డప్పు మహేందర్ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య ఉపాధ్యక్షుడు రాజేందర్ భవనిర్మాణ కార్మిక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు ప్రభుదాస్, మున్సిపల్ కార్మికులు ట్రాన్స్పోర్ట్ యూనియన్ కార్మికులు భవనిర్మాణ కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## అమ్రాబాద్ లో చిరుత సంచారం

-భయాందోళనలో గ్రామస్తులు



**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా అచంపేట్ నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని దోమల పెంట, ఈగల పెంట,పాతాళ గంగ గ్రామాల్లో చిరుత సంచారంతో స్థానికులు భయఆందోళన చెందుతున్నారు.ఇటీవల దోమలపెంట గ్రామంలోని కొండేటి సంతోషమ్మ ఇంటి ఆవరణలో కట్టేసిన ఆవు దూడపై చిరుత దాడిచేసింది.వారం వ్యవధి లో గ్రామంలోని రామాలయం వెనుక భాగంలో అర్ధరాత్రి మూడు సార్లు చిరుత సంచరిస్తుండగా మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలో రికార్డు కావడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్థలం వివాదంలో ఘర్షణ వ్యక్తికి గాయాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే01 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపుర్ మెట్టు మండలం పరిధిలోని కోహెడా గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్ 951,952 లో 7.28 ఎకరాల భూమి గురించి ప్లాట్ ఓనర్లు బద్రి అశోక్, సత్యనారయణ రెడ్డి, రఘు మరి కొంతమంది సంరెడ్డి బాల్ రెడ్డి ల మధ్య వివాదం కొనసాగుతోంది.అసలు భూ యజమానులు కంగుల కుటుంబ సభ్యులు కంగుల రాములు, పోచయ్య మరి కొంతమంది కలసి కంగులా గండయా, కంగులా ఈదయ్య లకు సాధారణ పవర్ అటార్నీ (జిపిఎ) ను మంజూరు చేశారు.అట్టి భూమిని 1970లో లేఅవుట్ చేసి 170 ఓపెన్ హౌస్ ప్లాట్లుగా మార్చి వినియోగదారులకు విక్రయించారు. అనంతరం కంగుల కుటుంబ చట్టబద్దమైన వారసులు అంతకుముందు జిపిఏ చట్టబద్ధంగా చెల్లదని ఇట్టి భూమిని 2013వ సంవత్సరంలో సంరెడ్డి బాల్ రెడ్డి కు విక్రయించారు. 2014 సంవత్సరం నుండి భూమి వివాదం నడుస్తుంది. ఇట్టి వివాదం గురించి ప్లాట్ యజమానులు %ూా చీశీ%. 839/2015 ను %×ూాఎఎశ్రీ%. సీనియర్ సివిల్ కోర్టు ఎల్బీనగర్ నగర్ నందు దాఖలు చేయాగ 28.03.2025 రోజు వీరికి ఫర్పీచువల్ ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వటం జరిగినది సామ్రెడ్డి బాల్ రెడ్డి 19.02.2025 నాడు పోలీసు జోక్యాన్ని నిరోదిస్తూ రిట్ పిటిషన్ 3790/2025 హైకోర్టు నందు దాఖలు చేయాగ హైకోర్టు పోలీస్ హైడ్రా కి జోక్యం చేసుకోకుండా ఆర్డర్ ఇవ్వటం జరిగినది.నిన్న బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు 20 మంది ప్లాట్ యజమానులు సత్యనారాయణ రెడ్డి,బద్రి అశోక్, రఘు, కుమారి, గణేష్, వెంకట్ రెడ్డి మరికొంత మంది తమకు కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ వచ్చిందని తమ ప్లాట్లను శుభ్రం చేయడానికి జెసిబితో భూమిలోకి ప్రవేశించి వాళ్ళ ప్లాట్స్ ను క్లీన్ చేసుకోనుచుండగ సామ్ రెడ్డి బాల్ రెడ్డి , సంరెడ్డి దిలీప్ రెడ్డి, శీలం శ్రీను మరొకరు వచ్చి ప్లాట్ యజమాని సత్యనారాయణ రెడ్డి, పండుగల వెంకటేష్, నవీన్ రెడ్డి, బద్రి అశోక్, రఘు, వెంకట్ రెడ్డి మరియు మరికొంత మంది ప్లాట్ ఓనర్స్ తో గొడవపడి కర్రలు,రాళ్ళు , గడ్డికోసే కత్తితో కొట్టగా సత్యనారాయణ తలకు,నవీన్ చిటికన వేలుకు,వెంకటేష్ కి స్వల్ప గాయాలు కావటం జరిగినది.గొడవలో సంరెడ్డి బాల్ రెడ్డి కి కూడా ప్లాట్ ఓనర్స్ కర్రలు, రాళ్ళతో కొట్టగా తలకు లోపలి గాయాలు అయినవి. ఇరు వర్గాల వారు పరస్పరం పిర్యాదు చేసుకోగా కేసు నమోదు చేయనైనది. స్థలం విషయం లో పోలీస్ జోక్యని నివారిస్తూ హైకోర్టు ఆర్డర్ 19.02.2025 నాడు ఇవ్వటం కొసమెరుపు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



## ఇంటర్ సెకండ్ ఇయర్ లో ప్రతిభ చాటిన మాటూరి హాస్య రూప

### సన్మానించిన హుస్నాబాద్ గౌడ సంఘం నాయకులు

**హుస్నాబాద్, మే 01 (ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన మాటూరి హాస్య రూప ఇంటర్ రెండవ సంవత్సరంలో విశిష్ట ప్రతిభను కనబరిచింది. ఇంటర్ లో ప్రతిభ చాటిన గురువారం హుస్నాబాద్ గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కరీంనగర్లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న ఆమె 1000 మార్కులకు 973 మార్కులు సాధించి తన విద్యా సామర్థ్యాన్ని నిరూపించింది. నిరుపేద కుటుంబానికి చెందిన మాటూరి గోపి శైలజ దంపతుల కుమార్తె. హాస్య రూప. ఈ సందర్భంగా గీత పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ “హాస్య రూప సాధించిన అత్యుత్తమ ఫలితానికి అభినందనలు తెలిపారు. ఈ శైలి ఆమె భవిష్యత్లో మరింత ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందేందుకు మార్గం వేస్తుందని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాం” అని తెలిపారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్ననాటి నుండే హాస్య రూప చదువుపై ఆసక్తి కనబరుస్తూ వస్తోందని ఈ విజయంతో మేము ఎంతో గర్వంగా సంతోషంగా ఉన్నాం అన్నారు. హాస్య రూప మాట్లాడుతూ ఐపీఎస్ అధికారిగా సేవలందించడమే నా లక్ష్యం అన్నారు. నన్ను గౌరవించి సన్మానించిన గౌడ సంఘం నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## అక్షర స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులను అభినందించి, సత్కరించిన జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరు ఈ పదో తరగతి నుండి తొలమెట్టిగా విజయం సాధించడం జరిగింది. మీ భవిష్యత్తు ఇంకా చాలా ఉన్నది కాబట్టి పై చదువులు చదువుకొని మంచి మార్కులు సాధిస్తూ మీ జీవిత లక్ష్యాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**సిపిఐ జిల్లా నాయకులు పులిజాలపరశురాములు**

**కల్వకుర్తి, మే 1( ప్రజా జ్యోతి):** మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదామని సిపిఐ జిల్లా నాయకులు పులిజాల పరుశురాములు అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలో ఉదయం మేడే సందర్భంగా సిపిఐ జెండాను పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశు రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టు మిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం కోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ తాలూకా నాయకులు గడ్డం శ్రీనివాసులు నేరటి రాజు బీస మైబు గంజి శివుడు పోలె ప్రశాంత్ నరసింహ మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలి

**-న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తానా**

**నాగర్ కర్నూల్,( టౌన్ )మే 01 ప్రజా జ్యోతి ::** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరి నసీమ్ సుల్తానా గురువారం నల్లవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1886 మే1న,మొదటిసారి అమెరికాలో కార్మిక ఉద్యమం జరిగిందని ఈ సందర్భంగా మే 1 న అంతర్జాతీయ కార్మిక దినోత్స వాన్ని జరుపుకుంటారని,లక్షలాది మంది కార్మికులు శ్రమకు తగువేతనం ఇవ్వనందువల్ల ఈ ఉద్యమం మొదలైందని,19వ శతాబ్దపు చివరలో కార్మికులతో ఎక్కువ పని గంటలు చేయించుకుని తక్కువ జీతాలు ఇచ్చేవారు ఉద్యమం తర్వాత 8 గంటలు మాత్రమే రోజుకు పనిచేయాలి దానికి తగిన వేతనం ఇవ్వాలని,వేతనాల విషయంలో స్త్రీ పురుషుల మధ్య తేడా లేకుండా వారికి సమాన వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు.. మనదేశంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందిన తర్వాత కార్మికుల కొరకు విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగింది ప్రతి కార్మికుడు కార్మిక శాఖలో ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలని ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు పనిచేసే



ప్రదేశం లో ప్రమాదవశాత్తు గాయపడినా లేదా చనిపోయిన బీమా ద్వారా వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండాలని ఎవరికైనా ఆర్థిక స్తోమత లేనిచో కోర్టు కేసుల్లో ఉన్నవారికి ఉచితంగా సంస్థ తరఫున న్యాయవాదిని నియమిస్తామన్నారు. జూన్ లో జరిగే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొని సామరస్య పూర్వకంగా కేసులు పరిష్కరించుకోవాలని అన్నారు. గ్రామపంచాయ కార్మికులను మే డే సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ రామ్ ఆర్య,న్యాయవాదులు రామచందర్, మాధవ లక్ష్మణ్,పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తాం

**నాగర్ కర్నూల్ జిల్లా మే 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన బాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్మ, హాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ -1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. దఅనంతరంఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ ల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా వంద శాతం పనులను పూర్తి చేయడానికి ఆ



దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని, ఏం ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్దంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. మంత్రుల వెంట ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్యెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదవత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఉన్నారు.

## పదవ తరగతి మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అక్షిత కు ఘన సన్మానం



**కల్వకుర్తి, మే 1( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి గ్రామానికి చెందిన కంటికి అక్షిత తండ్రి పాండు నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 551 మార్కులతో మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన తలకొండపల్లిలోని వారి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ ఆమెను ఘనంగా సన్మానించారు

## ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారుల మృతి

**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి :** ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన సంఘటన గురువారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో



చోటుచేసుకుంది. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని సమీపంలో గల చేరువులో ముగ్గురు చిన్నారులు కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఈతకు వెళ్లి నీటిలో మునిగిపోయారని. ఈ విషయాన్ని గమనించిన చుట్టుపక్కలవారు నీటిలో మునిగిన చిన్నారులను బయటకు తీయగా అప్పటికే వారు చనిపోయినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జనాభా లెక్కలతో పాటు కులగనన హర్షనీయం

**కల్వకుర్తి మే 1 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించి దానితోపాటు కులగలను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి అన్నారు. బుధవారంకల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ చిత్రపటానికి బీసీ సంఘాలు అన్ని కుల సంఘాలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడం భారతదేశంలోని ప్రతి ఒక్క కులానికి కూడా లాభం చేకూరుతుందని ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని సమన్యాయం జరుగుతుందని దాదాపు శతాబ్దం తర్వాత బీసీల కులగణన వేయడం ద్వారా న్యాయం జరగబోతుందని హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, సదానందం గౌడ్, టి గోపాల్, పుట్టోజు రమేష్ బాబు, శ్రీనివాస్ ఆచారి, సోమోజి, గన్నోజు వేణుగోపాల్ చారి, భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు రాంభూపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, శేఖర్ రెడ్డి, బాబీ దేవ్,నరేష్ చారి, గంగాధర్, శశి గౌడ్, కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు అండగా బిజెపి ప్రభుత్వం

**బిజెపి యువ నాయకులు దివాకర్ గౌడ్**

**కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సంతోషకరం**



**కల్వకుర్తి, మే 1( ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాలకు అండగా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని బిజెపి యువ నాయకులు దివాకర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాతముసలికన్నీరుకారుస్తున్నారు. బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతాపార్టీకిదక్కుతుంది. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది.

ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. మోదీ కి మంత్రులకు కృతజ్ఞతలుకృతజ్ఞతలు తెలిపారు.

# మేడే స్ఫూర్తితో ప్రజా పోరాటాలు సిపిఎం

**ఎసిపిఎం అచ్చంపేట మండల ప్రధాన కార్యదర్శి వర్థం సైదులు**

**నాగర్ కర్నూల్ మే 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** మేడే స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్థం సైదులు పేర్కొన్నారు గురువారం మేడే దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సిపిఎం జెండాను సీనియర్ నాయకులు బి రాములు ఆవిష్కరించారు. అదేవిధంగా 7 సెంటర్లలో సిఐటియు పార్టీ జెండాలను సివిల్ సప్లై గోదాం మరియు గింజల మార్కెట్ మరియు మున్సిపాలిటీ కూరగాయల మార్కెట్ బస్ స్టాండ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వద్ద ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బి రాములు మండల కార్యదర్శి వర్థం సైదులు మాట్లాడుతూ... అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల తగ్గింపు కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని దాని ఫలితంగానే 8 గంటల పని దినాలు ఏర్పడిందని ఆయన అన్నారు కానీ పెట్టుబడిదారీ వర్గం ఆనాటి నుంచి నేటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలని చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నేడు అధికారంలో ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని జీతభత్యాలు పెరగడం లేదని గత ప్రభుత్వం కార్మికుల పట్లఏ విధంగా వ్యవహరించిందో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన చేస్తూ పెట్టుబడులు చేస్తున్నామని ప్రచారాలపైపరిమితమవుతున్నారు తప్ప ప్రజలకు మేలు జరిగే విధానాలు అమలు చేయడం లేదని అన్నారు భవిష్యత్తులో ఈ విధానాల పైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల సివిల్ సప్లై కార్యదర్శి రేణయ్య గింజల మార్కెట్ అధ్యక్షులు లక్ష్మయ్య కూరగాయల మార్కెట్ అధ్యక్షులు రవి నాయక్ మున్సిపాలిటీ అధ్యక్షులు సాయిలు ఎలక్ట్రిసిటీ కార్యదర్శి శ్రీనివాస్ ఆర్టీసీ జిల్లా నాయకులు ప్రభాకర్ ఎస్ వెంకటయ్య జి పర్వతాలు కార్యదర్శి యుటిఎఫ్ జిల్లా నాయకులు కృష్ణ రమేష్ లక్ష్మణ్ రాములు కార్మికులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రతిభ అభినందదనీయం



**నాగర్ కర్నూల్, మే 01 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 550 మార్కులు పైగా సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలకు చెందిన 27 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్,డిఇఓ రమేష్ కుమార్ లు గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు త్వరలోనే ట్యాబులను ఇస్తామని కలెక్టర్ అన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేయాలని ఉన్నత విద్యకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తానని కలెక్టర్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో 96.83 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 13వ స్థానాన్ని నిలబెట్టినందుకు కలెక్టర్ విద్యాశాఖను ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

**-పదవ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు**

**-జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

పదో తరగతి విద్యార్థుల జీవితంలో తొలిమెట్టు అని అత్యుత్తమ ప్రతిభతో అధిరోహించడం సంతోషించదగ్గ విషయమని,రానున్న ఉన్నత విద్యను కూడా అధిరోహించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి విద్యార్థి,విద్యార్థినిలు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సదుపాయాలు సమకూర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్,నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్,వెంకటయ్య, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా మదన్ మోహన్

**నాగర్ కర్నూల్, టౌన్ -మే 01 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా మదన్ మోహన్ కళాశాల లో గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపల్ మదన్ మోహన్ మాట్లాడుతూ తనకు ప్రిన్సిపల్ గా బాధ్యతలు అప్పచెప్పినందుకుగాను కళాశాలకు మరియు విద్యార్థులకు తన వంతు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని కళాశాల అభివృద్ధి క్రమంలో నడిపించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం కళాశాల అధ్యాపకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ మదన్ మోహన్ ను పూలమాలలు,శాలువాతో సత్కరించారు.

## దేశ కులగలన రాహుల్ గాంధీ విజయం

**చిన్నకోడూర్ ,మే1(ప్రజాజ్యోతి):** కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన కూడాచేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయం. వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూలోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లచిత్రపటాలకు పాలాభిషేకం చేసిప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో దేశ వ్యాప్తంగా కులఘనన చేపట్టాలని డిమాండ్ చెయ్యడం, తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులఘనన చేపట్టిక్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయంతెలిసిందే.దేశంలో ఉన్న అన్నివర్గాలకు న్యాయం చేయడం ఒకకాంగ్రెస్ .పార్టీతోనేసాధ్యమవుతుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**చిన్నకోడూర్ ,మే1(ప్రజాజ్యోతి):** కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన కూడాచేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయం. వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూలోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లచిత్రపటాలకు పాలాభిషేకం చేసిప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో దేశ వ్యాప్తంగా కులఘనన చేపట్టాలని డిమాండ్ చెయ్యడం, తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులఘనన చేపట్టిక్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయంతెలిసిందే.దేశంలో ఉన్న అన్నివర్గాలకు న్యాయం చేయడం ఒకకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేష్, మండల సీనియర్ నాయకులు పల్లె రాజు, సేవాదళ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మిట్టపల్లి మహేష్, సేవాదళ్ మండల ఉపాధ్యక్షులు బాబు, కట్కూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనది



**జద్చర్ల : మే 01 (ప్రజా జ్యోతి) :** జడ్చర్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహనీయుల విగ్రహాలను మాజీ మంత్రి డాక్టర్ సి, లక్ష్మారెడ్డి జాతీయ అవార్డు గ్రహీత పసునూరు దయాకర్ లు అంబేద్కర్ సంఘం ఎమ్మార్పీఎస్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పసునూరు దయాకర్ బిజెపి శాంతి కుమార్ రజిని సాయి చంద మాట్లాడుతూ. ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆయన గురువు ఆయన పూలే ఇద్దరి విగ్రహావిష్కరణను గొల్లపల్లి గ్రామంలో ఒకేసారి జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా అందరికీ సమాన హక్కులు ఉన్నాయని అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం కోసం, అందరికీ విద్య అందించడం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పసుమర్ దయాకర్, బీజేపీ శాంతికుమార్, రజిని సాయి చందు కొడుగల్ యాదయ్య,లిడార్ శ్రీను,రాములు,దగుల బలరాజ్, బాలవర్ధన్ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,శశికిరణ్, శంకర్ నాయక్,శ్రీనివాస్ బహదూర్,రాజశేఖర్,ఇంతియాజ్, శ్రీకాంత్, కొండల్ ,అంబేద్కర్ సంఘ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దిహేనేళ్ల స్నేహం.. మళ్లీ కలిసిన క్షణం..

**కోహెడ, మే 01 (ప్రజా జ్యోతి):**
కోహెడ మండల శ్రీరాములపల్లిలో 2009-2010 జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు గురువారం వారు చదివిన బడిలోనే గెట్‌టుగెదర్ నిర్వహించుకున్నారు. ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం.. ఒకే బడిలో, ఒకే తరగతి గదిలో, ఒకే యూనిఫామ్‌లో వారంతా కలిసి చదువుకున్నారు. గురువులు చెప్పే పాఠాలు విన్నారు. దోస్తులతో కలిసి అల్లరి పనులూ చేశారు. కొట్టుకున్నారు, తిట్టుకున్నారు.. మళ్లీ తెల్లారితే దోస్తు.. అంటూ చేతులు కలుపుకున్నారు. అలా.. వాళ్ల బాల్యం ఎంతో ఆనందంగా, ఎలాంటి కల్మశాలు లేని అమ్మప్రేమంత అందంగా సాగిపోయింది. అంతలోనే.. టెన్త్‌క్లాస్ కూడా పూర్తయిపోయింది. అప్పటి వరకు ఒక్కటిగా ఉన్న ఆ దోస్తులంతా చెరోదిక్కు అన్నట్లుగా విడిపోయారు. పైచదువుల్లో పడి దూరమయ్యారు. ఉపాధి వేటలో, కుటుంబ బాధ్యతల్లో కనీసం కలుసుకోవడం అటుంచి, తలుచుకునేంత తీరిక లేకుండా మారిపోయారు. ఇన్నేళ్ల తర్వాత.. ఇప్పుడు.. వారికి టైమొచ్చింది. తమ చిన్ననాటి స్నేహితుల నుంచి పిలుపొచ్చింది. వాళ్లందరినీ కలుసుకునే సమయమొచ్చింది. ఇందుకు తమ బడి వేదికైంది. ఇంకెందుకు ఆలస్యం.. అంటూ వారంతా ఒక్కచోటుకు చేరిపోయారు. మళ్లీ తమ బడిరోజుల్లోకి వెళ్లిపోయారు. చిన్ననాటి అనుభవాలను నెమరవేసుకున్నారు. తమ మధురమైన జ్ఞాపకాలను మరోసారి పంచుకున్నారు. క్షేమసమాచారాలను ఆరా తీసుకుంటూ అందరూ కలిసి భోజనం చేశారు. ఇన్నేళ్లలో లేని ఆనందాన్నంతా మూటగట్టుకుని.. మళ్లీ కలుద్దాంరా.. అంటూ ఇంటిబాట పట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డితో పాటు హిందీ టీచర్ ఖలేషా, ఇంగ్లీష్ టీచర్ సత్యం, మాథ్స్ టీచర్స్ ప్రకాష్, సురేందర్, తెలుగు ఉపాధ్యాయులు రాజమౌళి, మంజుల, శంకర్, హిందీ టీచర్ మురళి, సైన్స్ టీచర్ రమాదేవి, ధర్మల్ పాల్గొనగా, విద్యార్థులు ఠాకూర్ స్రవంతి, కొమ్మిడి రమ, గడ్డం భవాని, గట్టు శ్రీలత, పున్నం శేఖర్, గట్టు రమేష్, బోలుమళ్ళ నేపాల్, ఎర్రోజు ప్రశాంత్, ఈ.అశోక్, నిమ్మకంటి దీపక్, ఎస్. రంజిత్ తదితరులు పాల్గొన్నారు.చిన్ననాడు చదువుకున్న పాఠశాలల్లోనే స్నేహితులను ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి. నేను ఈ పాఠశాలలో 2009-2010 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేశాను. ప్రస్తుతం ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నాను. నా స్నేహితులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఉందని చెప్పడంతో చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని వచ్చాను.

నేను ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాను. ఇక్కడ నేర్చుకున్న సంస్కృతి, సాంప్రదాయాలు ఎప్పటికి మరిచిపోలేను. ప్రస్తుతం నేను పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాను. వృత్తిరీత్యా బిజీగా ఉన్నప్పటికీ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని ఈ కార్యక్రమానికి హాజరయ్యాను. ఇక్కడికొచ్చి చిన్ననాటి స్నేహితులతో కలిసినప్పుడు ఇంకా బాల్యముంటేనే బాగుండూ అనిపిస్తోంది.

**దినేష్, పోలీస్ కానిస్టేబుల్**

ఈ పాఠశాల చదువు ఎంతో దోహద పడింది

నేను శ్రీరాములపల్లె పాఠశాలలో చదువు పూర్తి చేశాను. ఇక్కడ విద్యాబోధన ఎంతో దోహద పడింది. మా గురువులు విలువలతో కూడిన విద్యను అందించారు. చదువుతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరవలేము. ఒకేచోట ఇలా అందరు కలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం నేను ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాను.

**%-% చందు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు(పూర్వ విద్యార్థి)**

అందరిని కలవడం ఆనందంగా ఉంది

చాలా రోజుల తర్వాత ఇలా అందరిని కలవడం ఆనందంగా ఉంది. ఈ బడికి మళ్లీ రాగానే నాకు ఆనాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. ఇప్పటికీ సత్యం సర్ బండి సౌండ్, శంకర్ సర్ దెబ్బలు, ఖలేష్ సర్ పనిష్మెంట్ ఇప్పటికీ మర్చిపోలేను

**- బుర్ర మహేష్, రియల్టర్**

**గురువులను గుర్తించడం సంతోషంగా ఉంది**

చిన్ననాడు చదువులు చెప్పిన గురువులను గుర్తుంచుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం సంతోషంగా ఉంది. ఏ గురువు అయినా శిష్యుడు ఉన్నత స్థాయికి ఎదిగితే ఆ సంతోషమే వేరు. మేము చదువు చెప్పిన సమయంలో గురువులకు విద్యార్థులు ఎంతో గౌరవం ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు కానరావడం లేదు. విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా.

**-సత్యం, ఇంగ్లీష్, ఉపాధ్యాయుడు**

**పూర్వ విద్యార్థులను చూస్తే ఆనందంగా ఉంది**

పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఆ నాటి మధుర జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. నేను విద్యాబోధన చేసిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం గర్వించదగ్గ విషయం. నేను విద్యాబోధన చేసిన విద్యార్థులు అప్పుడప్పుడు కలిసినప్పుడు మరీ దగ్గరికి వచ్చి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకుంటారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితేనే గురువులకు గొప్ప అనుభూతి.



## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చొరవ చూపాలి

హుస్నాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో గురువారం మే డే సందర్భంగా కార్మికుల జెండాను కార్మిక సంఘ%శీ% గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి ఎగుర వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక మంది పోరాట యోదుల త్యాగ ఫలితంగా కార్మికుల హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. అనాడు కంపెనీలలో కార్మికులు రోజుకు 18 గంటల పని చేసే వారు పని గంటలు తగ్గించాలని కోరుతూ కార్మికులు పోరాటం చేసినారు ఆ పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినారు ఆ పోరాట ఫలితం గానే రోజుకు 8గంటల పని దినం సాధించుకున్నాం అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెరుగాలి, కార్మికులకు సరియినా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలన్నారు. పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కార్మికుల సమస్యలపై చోరువ తీసుకొని పరిష్కారం చేసి విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆవర్ల రాజయ్య, పందిల్ల మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, ఎంపీటీసీ జయ, మహేందర్ రెడ్డి, రాజు, మల్లయ్య, బాలయ్య, రాజయ్య, సాయిలు తదితర కార్మికు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**హుస్నాబాద్, మే 01 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో పలు వార్డులలో గురువారం అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తరి రవీందర్, కోమటి సత్యనారాయణ, ఎండి హసన్, వల్లపు రాజు, పున్న సది, బూరుగు కృష్ణస్వామి, లౌడియా బిక్య నాయక్, కేశవేణి రమేష్, పిల్లి తిరుపతి, రవీందర్, గుర్రాల సంజీవరెడ్డి, నగేష్, విక్రమ్, మేదరవేణి శ్రీనివాస్, శ్రీకాంత్, బోనగిరి రజిత, బోయిన కమల, విద్యాసాగర్, సావుల రమేష్, శ్రీకాంత్ గౌడ్, సావుల రాజయ్య, కూన విశ్వతేజ, దొబ్బల అనిల్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేసవి కాలం లో వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం

**రాయపోల్.ఏప్రిల్ 01. ప్రజా జ్యోతి** రాయపోల్ మండల కేంద్రంలో యువజన క్రీడ సమస్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని పాత హై స్కూల్ గ్రౌండ్ లో వేసవి వాలీబాల్ శిక్షణ క్రీడా శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి కృష్ణారెడ్డి యువకులతో కలిసి ప్రారంభించారు క్రీడాకారులు జిల్లా యువజన రాయపోల్ క్రీడా ప్రాంగణంలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణను ప్రారంభించడం జరిగినది అని కోచ్ కనకయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..

## రాయపోల్ మండల కేంద్రంలోని ఘనంగా మేడే వేడుకలు




**రాయపోల్ మే 1 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలంలోని గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, విద్యుత్ విద్యుత్తు కార్మికులు, అంగన్వాడీ కార్మికులు మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో కార్మికులందరూ ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరణ చేసి మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేక కార్మిక వర్గం నినదించిన రోజు మే డే. సమాజ గతిని పురోగతిని శాసించేది నిర్దేశించేది శ్రామిక వర్గం. ఆ శ్రమే వెట్టివాకిరికి గురైనప్పుడు ఏమౌతుంది. శ్రామికుడు దోపిడీకి గురైనప్పుడు ఏం జరుగుతుంది. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయి. భూకంపాలను తీసుకొస్తాయి.ఉద్యమాలు పుట్టుకొస్తాయి.ఈ మే డే కార్మికులు సాధించిన విజయానికి నిలువెత్తు నిదర్శనం. అయితే ఈ ఉద్యమం మొట్టమొదటి అగ్రరాజ్యం అయిన అమెరికాలోని షికాగోలోని హే మార్కెట్ లో 1886వ సంవత్సరంలో కార్మికుల హక్కుల కోసం మొదలై అంచెలంచెలుగా అన్ని దేశాలకు వ్యాపించింది.అలా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఉద్యమ ఫలితంగానే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన కార్మిక దినోత్సవం పండుగను జరుపుకుంటారు.అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ రోజుకు 12 నుండి 15 గంటల వరకు పని చేయాల్సి ఉండేది. అయితే తొలిసారి 1886లో అమెరికాలోని షికాగోలో కార్మికులు దీన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానం కోసం భారీ ప్రదర్శన చేపట్టారు. అప్పుడే ఈ మే డే ఉద్యమానికి పునాది పడిందని చెప్పొచ్చు. కార్మికులందరూ ఐక్య ఉద్యమాల ద్వారానే వారి హక్కులను సాధించుకోగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, కార్మికులు నరేందర్, స్వామి, నర్సింలు, శ్రీకాంత్, కనకయ్య, సాయిలు, శంకర్ ,మధు తద

## జీతాల కోసం 4 నెలలుగా ఎదురుచూపులు.. ఉపాధి ఫీల్డ్ హామీ అసిస్టెంట్ల పస్తులు




**జహీరాబాద్, మే 01( ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ఉపాధి హామీ జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం పే స్కేల్, పెండింగ్ జీతాలు పరిష్కారం కోసం ఎంపిడిఓ సుధాకర్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగినది. ఏపీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నా మని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని, ఇందుకు తమ దుస్థితే నిదర్శనమని చెప్తున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించడం, సకాలంలో వేతనాలు అందించడంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా కూలీలతో పనులు చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు నిధులు రప్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. కానీ వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని చెప్తున్నారు.

## ఆత్మీయ సమ్మేళనం అపూర్వం

**అందోలు, (ప్రజాజ్యోతి):** 2024-25 బ్యాచ్ కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం అపూర్వంగా కొనసాగింది. రెండు దశాబ్దాల అనంతరం అలనాటి మిత్రుల కలయికకు జెడ్ పి హెచ్ ఎస్ నేరడిగుంట ప్రభుత్వ పాఠశాల వేదికై మధురమృతుల కలబోతగా అలరించింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయ బృందం మోహన్ రెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, ఆసిఫ్, ఆదిలక్ష్మి, మోహన్ నాయక్, కృష్ణారెడ్డి, సాయిబాబా లకు విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. పాఠశాలతో విద్యార్థులు కలిగిఉన్న తమ తమ ప్రత్యేక అనుభూతులను అందరితో పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు సంభాషిస్తూ గురుశిష్యుల బంధాన్ని వెలకట్టలేనిదిగా అభివర్ణించారు. యాంత్రికతతో పెనవేసుకొని పోతున్న మానవ జీవితంలో ఆరోగ్యానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను గురించి నొక్కి చెప్పారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆసాంతం అహ్లాదభరితంగా కొనసాగింది. కార్యక్రమ ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## బిసి కులగనున అభినందనీయం

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు



**జహీరాబాద్, మే 01( ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండల కొల్లూరు గ్రామానికి చెందిన డా:కోట ధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త బీసీ ఉద్యమ నేత డా:ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ గత 90 సంవత్సరాలుగా బీసీల లెక్కలు తేల్చాలని బీసీ కుల గణన చేయాలని అనేక పోరాటాల తర్వాత నాడు రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర ఆత్మకంగా బీసీల లెక్కింపు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంశాన్ని ఆమోదించడం అభినందనీయమైన అంశమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని హర్షించదగ్గ విషయ మని తెలియజేశారు బీహార్ కర్ణాటక తెలంగాణ మూడు రాష్ట్రాలు బిసి కులగలను చేపట్టినట్టుగానే ఇతర రాష్ట్రాలు కూడా కుల గణన చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు




## అమరుల ఆశయసాధన కోరాకై కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలి

జహీరాబాద్, మే 01( ప్రజా జ్యోతి న్యూస్) మేడే కార్యక్రమాన్ని బట్టి స్థానిక మునిసిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు జండను ఆవిష్కరించాడాం జరిగింది. అనంతరం ఆయన కార్మికులను సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వెతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు ప్రాణాలు త్యాగాలు చేసి విరమరాణం పొంది కార్మికుల హక్కులను కలరాస్తున్నారని ఆయన అన్నారు కార్మికులకు కనిస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చిన వట్టిని తుంగలో త్రోకి పెడుతున్నారని కార్మిక చట్టాలను నాలుగు కొడులుగా విభజించి కార్మికుల జీవితాలతో అడుకుంటున్నారని ఆయన అన్నారు కార్మికులకు పి ఎఫ్, ఇఎస్ ఐ లు చెలించక పోవడం వలన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గతంలో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులను బ్రిటిష్ పాలకులు చిత్ర హింసలు పెట్టి వారితో వెట్టి చాకిరి చేయించుకొనేవారు కార్మికులు అంత ఐక్యమత్యముగా ఏర్పడి పాలకులకు వెతిరేకముగా పోరాటాలు నిర్వహించాడాం వలన వారిని బందుకులతో కాల్చి చంపారు అంతలోనే కార్మికుల రక్తం ఏరులై పరడంతో వారి దగ్గర ఉన్న తెల్లటి గుడ్డలు తీసుకొని పరుతున్న రక్తంలో అద్ది ఇది మన ఎర్ర జండా గుర్తు అని కార్మికుల రక్తమే ఎర్ర జండాని చెప్పడంతోనే మనము ఈరోజు మేడే ను జరుపుకొంటున్నాము కార్మికులు హమారుల ఆశయాలకోరు మను ఉద్యమిత్తం వారి అడుగుజాడల్లో నడిచి మన హక్కులను కపడు కుందమని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనన్నారు. మునిసిపల్ యూనియన్ అదేక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, గౌస్, సురేష్, అనిల్, రవి, నరేష్, ప్రసాద్, బాబులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం వెంటనే అన్లోడింగ్ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 1 : రైస్ మిల్లులకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే అన్లోడింగ్ చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు . గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లోని సత్యసాయి బైల్డ్ రైస్ మిల్లు ను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడే సూచనలు ఉన్నందున రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే ఖాళీ చేయాలని రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ కి సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసుకొని ధాన్యాన్ని త్వరితగతిన ఖాళీ చేయించాలన్నారు. రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టి వాహనదారులకు ఇబ్బంది పెట్టకూడదని వెల్లడించారు. ఆయన వెంట నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తహసిల్దార్ గఫర్ మియా, ఆర్ ఐ ప్రభాకర్, రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ గుప్తా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తాం

**-కార్మికుల హక్కులకై అలుపెరుగని పోరాటాలు**

**-సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్**



అందోలు, (ప్రజాజ్యోతి): మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాటాలు కొనసాగించాలని సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా మేడే కార్మికుల దీక్షా దినం సందర్భంగా కార్మికులతో కలిసి ఎర్ర చొక్కాలతో జోగిపేటలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం హనుమాన్ చౌరస్తా వద్ద సిఐటియూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై కార్మిక హక్కులకై పోరాడుతూ రక్తంతో తడిసిన చొక్కా ఎర్రజెండ గా మారిందని కార్మికుల పనిగంటలు తగ్గించుకుని విజయం సాధించిన రోజునే మేడేగా జరుపుకుంటున్నాం అని అన్నారు. ఎందరో అమరవీరుల సాక్షిగా మేడే ఫలించిందని, మొట్టమొదటి మేడే రోజున చెన్నై నగరంలో జెండా ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాటం చేయాలని కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, అలాంటి సౌకర్యాలు అమలుకై పోరాటం చేయాలని కార్మికుల పక్షాన, కర్షకుల పక్షాన, పేదల పక్షాన పోరాటలు ఎర్రజెండా మాత్రమే కొనసాగించింది, ఆ ప్రయానంలో ఎర్రజెండా పోరాటాలతో ఎన్నో విజయాలు సాధించామని గుర్తుచేసారు. ఎర్ర జెండా ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం అవుతాయని, రాబోయే రోజుల్లో పేద ప్రజల అభ్యున్నతికి, కార్మికుల అభివృద్ధికి కర్షకుల అభివృద్ధికి మే డే స్ఫూర్తితో పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ నాయకులు మహేష్, ప్రభాకర్, రాములు, కార్మికులు శివకుమార్, సాయిబాబా, పెంటయ్య, సత్యం, వెంకటేశం, శివ, లక్ష్మణ్, వీరయ్య, చంద్రయ్య, షేకమ్మ, శిరీష, అనసూయ, లక్ష్మి, పాల్గొన్నారు.

# నిమ్జ్ బాధిత రైతులకు పరిహారాన్ని వెంటనే చెల్లించాలి



జహీరాబాద్, మే 01( ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బాధిత రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సంబంధిత నిమ్జ్ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ రాజు నీ కోరారు. స్థానిక గ్రామం చెందిన బాధిత రైతుల నుండి ప్రాజెక్టు కోసం భూములు సేకరించినప్పటికీ పరిహారం చెల్లింపులో తేడాలు ఉండడంతో మెరుగైన పరిహారం కోసం బాధిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. బాధిత రైతుల గోడును విన్న హైకోర్టు బాధిత రైతులకు మెరుగైన పరిహారాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అయినప్పటికీ సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు పరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తుండడం పట్ల బుధవారం ఎమ్మెల్యే మాణిక్ రావు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా బాధిత రైతులతో కలిసి నిమ్జ్ ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకొని బాదిత రైతుల సమస్యలపై డిప్యూటీ కలెక్టర్ రాజు తో మాట్లాడారు. హైకోర్టు పరిహారాన్ని చెల్లించాలని ఆదేశించినప్పటికీ ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. వెంటనే బాధిత రైతులకు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. మే 4వ తేదీన బాధిత రైతులకు ఝరసంఘం లో సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిహార చెక్కులను అందజేస్తామని నిమ్జ్ ప్రాజెక్ట్ కలెక్టర్ రాజు హామీ ఇచ్చారు.



## ఘనంగా మేడే వేడుకలు...

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 1: వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో గురువారం మే డే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వెల్దుర్తిలో కార్మికులతో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ చివరస్తా వద్ద జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాలలో కార్మికులు జెండాను ఆవిష్కరించారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**-కేసు నమోదు చేసిన పోలీసులు.**



వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 1: గుర్తు తెలియని శవం లభ్యమైన ఘటన మండల పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం. ధర్మారం అటవీ ప్రాంతంలో 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృత దేహం ఉన్నట్లు సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. మృతుడికి వంటిపై తెలుపు రంగు వెంట్రుకలు, ఎరుపు రంగు బనియన్, నలుపు రంగు ప్యాంటు ఉంది. అలాగే మృతి చెందిన వ్యక్తి కుడి చేతి పై ఇటికే అంజయ్య అనే పచ్చబొట్టుతో పేరు ను పోలీసులు గుర్తించారు. మృత దేహంను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు

## పదేండ్లు అధికారంలో మేమే..

**కాంగ్రెస్ మెదక్ బ్లాక్ అధ్యక్షుడు హాఫీజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి):** 16నెలల నుంచి ఫామ్ హౌజ్ లోనే పడుకొని ఇప్పటి వరకు 65 లక్షలు జీతం తీసుకున్న కెసిఆర్ పిల్లన్ని అసెంబ్లీ కి పంపిస్తే, ప్రతిపక్ష నేతగా మీరెందుకు అని బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫీజ్ ఆరోపించారు.గురువారం నాడు ఆయన మాట్లాడుతూ ఫామ్ హౌస్ లోనే పడుకొని తెలంగాణ ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారు అని ప్రశ్నించారు.అధికారం ఉంటేనే పనిచేస్తారా, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కల్పించింది, కానీ కెసిఆర్ ప్రతి పక్ష పాత్ర పోషించకుండా ఎందుకు ఫామ్ హౌజ్ లోనే పడుకుంటున్నారని హాఫీజ్ ప్రశ్నించారు, ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు, పిల్లల్ని అసెంబ్లికి పంపితే మీ రెందుకు ప్రతిపక్ష నేతగా, మీరెందుకు పార్టీ అధ్యక్షులు గా ఉండాలి అని ఆయన ప్రశ్నించారు, ప్రజలు కష్టాల్లో ఉంటే, మీరెందుకు ప్రజల వద్దకు వెళ్లడం లేదు అని అన్నారు, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడు కుంటారు. అని హాఫీజ్ అన్నారు, మీ వ్యవహారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మీ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం అని మండి పడ్డారు. పడుకొని తెలంగాణ ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫీజ్ ధ్వజం.ఎత్తారు అధికారం ఉంటేనే పనిచేస్తారా, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కల్పించింది, కానీ కెసిఆర్ ప్రతి పక్ష పాత్ర పోషించకుండా ఎందుకు ఫామ్ హౌజ్ లోనే పడుకుంటున్నారని హాఫీజ్ ప్రశ్నించారు, ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు, పిల్లల్ని అసెంబ్లీ కి పంపితే మీ రెందుకు ప్రతిపక్ష నేతగా, మీరెందుకు పార్టీ అధ్యక్షులు గా ఉండాలి అని ఆయన ప్రశ్నించారు, ప్రజలు కష్టాల్లో ఉంటే, మీరెందుకు ప్రజల వద్దకు వెళ్లడం లేదు అని అన్నారు, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విల్లన్ అయింద, కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడు కుంటారు అని హాఫీజ్ అన్నారు, మీ వ్యవహారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మీ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం అని హాఫీజ్ పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

**మోమిన్ పేట్ మే1 కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని**

**మోమిన్ పేట్ మే1. (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని కార్తికేయ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే రాములు అన్నారు గురువారం మండల పరిధిలోని కార్తికే య ఇండస్ట్రీ ఆవరణలో మేడే కార్మికుల జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శ్రమకు తగిన గుర్తింపుతో మేడే జరుపుకున్నట్లు వారు తెలిపారు మేడే కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు వాళ్ళు తెలిపారు మే డే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రవి అసిస్టెంట్ సెక్రటరీ ఆవుసలి రాములు ట్రెజరీ బి.నర్సింలు వర్కింగ్ యూనియన్ కార్మికులు ఓ శ్రీనివాస్ ఈజీ నగేష్ జి దేవరాజ్ ఎన్ శ్రీనివాస్ ఏ లక్ష్మణ్ ఎన్ ప్రవీణ్ కే మాణిక్యం వి రామాచారి తదితరులు పాల్గొన్నారు



## మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం చట్టాలను,హక్కులను కాపాడుకోవాలి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే01:** మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ చట్టాలను,హక్కులను కాపాడుకోవాలని,అందుకు అందరూ కార్మికులు ఐక్యంగా పోరాటం నడపాలని సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. అనంతరం శివ్వంపేట మండల కేంద్రం లో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు పండుగగా జరుపుకోవాలన్నారు.1886 మే1న అమెరికా చికాగో నగరంలోని హే - మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు.ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు.దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మే ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఈ ఊష కోతలు తడిసినటువంటి జెండానే ఎర్రజెండాగా ఆవిర్భావించిందన్నారు.తర్వాత క్రమంలో పరిశ్రమలు పనిచేసే కార్మికుని గుర్తు సుత్తి పొలంలో పనిచేసే రైతు గుర్తు కొడవలిగా ఈ జెండాలో ఆవిర్భావించాయన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంతల పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాట పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను,చట్టాలను కాలరాస్తుందన్నారు.ప్రశ్నించే హక్కును,యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు.స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి,తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు.ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా,వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక



వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు.బిజెపి దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, హిందూ విశ్వ పరిషత్ లాంటి అభివృద్ధి నిరోధక సంస్థలు, అభ్యుదయ ప్రగతిశీల శక్తులపై, మైనార్టీ,దళిత,సామాజిక తరగతులపై దాడులు చేసి అఘాయిత్యాలకు పాల్పడుతుందన్నారు.మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని,మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని,కార్మిక వ్యతిరేక కార్పొరేట్,మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను,పాలకవర్గాలను కూల్చడానికి,కార్మికులు వారి హక్కులను,చట్టాలను కాపాడుకోవడానికి,కార్మిక వర్గ ఐక్యతను చాటడానికి అన్ని రంగాల కార్మికులు,ఉద్యోగులు ఈ మేడే రోజున జెండాలు ఎగుర వేస్తున్నారన్నారు. కార్మిక వర్గ 4 లేబర్ కోడ్ ల రద్దుకై, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకై కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు.మేడే సందర్భంగా వివిధ గ్రామాల లో ఆటో అడ్డల వద్ద సీఐటీయూ జెండాను ఎగురవేశారు అన్నారు,ఈ కార్యక్రమంలోఅగన్వాడీ రంగం ప్రాజెక్ట్ కార్యదర్శి విజయలక్ష్మి,ఆశా రంగం నాయకులు రేణుక,గోపమ్మ,గ్రామ పంచాయతీ కార్మికుల సంగం నాయకులు వెంకటేష్, శంకర్,బలకృష్ణ,వసంత, మిషిన్ భగీరథ నాయకులు నర్స%శీ%లు స్వామి,హమ్మలి నాయకులు ముత్యాలు విద్యుత్ రంగం జిల్లా అధ్యక్షులు చండి ఏ ఈ కార్యలయం వద్ద జెండాను ఆవిష్కరించారు,సలీమ్,ప్రవీణ్, రజినీకాంత్ సుగుణ పరిశ్రమల కార్మికులు ప్రధాన కార్యదర్శి యాదగిరి కుమార్,మలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన సెంట్ మార్క్స్ స్కూల్

**-విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్య రెడ్డి**

**-విధానం ఏదైనా మా పాఠశాలకే సొంతం అని నిరూపించారు విద్యార్థులు**

**తాండూర్ మే 1 ప్రజా జ్యోతి:** గత నెల 30న విద్యాశాఖ విడుదల చేసిన పది పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సొంతం చేస్తుందని సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ (ఫాదర్ )ఆరోగ్య రెడ్డి వెల్లడించారు. పది ఫలితాలలో 500 కు పైగా మార్కుల సాధించిన విద్యార్థులలో 16 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. ముజ్ అఖిల్ అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 586 లు సాధించి జిల్లా టాపర్గా నిలిచిందని చెప్పారు. అందులో గాండ్ల శివానంద్ అనే విద్యార్థి 600 మార్కులకు 550 మార్కులు,అనీష్ ఫాతిమా 547, ముసఫర ఖాతున్ 537, జీబ్ అఫరా 535, హద్నాన్ సమీద్ 534,జె.సహస్ర 534,అలాగె మరో 8 మంది విద్యార్థులు కూడ 500 పైగా మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యా విధానంతో పాటు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సొంతం చేసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ వివరించారు. పరీక్ష ఫలితాలలో గతంలో జిపిఎ విధానం ప్రస్తుతం మార్కుల విధానం ప్రవేశపెట్టిన మా పాఠశాలకు సాటి లేరని నిరూపించామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రత్యేక ఒకటవ తరగతిలో ఉచితంగా ప్రవేశాలు కల్పించిన ఏకైక పాఠశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించడంతో పాఠశాల విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో కూడా సంతోషం వెల్లి విసిరిసింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత ,అన్నపూర్ణ, అరవింద్ రెడ్డి,బాలస్వామి, వనిత, హేమలత, ఆనంద్ ,శరణ్ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

